AL - HILAL

నెలవంక

మాస పత్రిక

Vol 5,Issue: 19 April - May : 2008

مجلة الهلال - ملحق مجلة البشرى (باللغة التلغوية)

వడ్డీ ఆసాముల కబంద హస్తాలలో నలిగి పోతున్న పేదల బ్రతుకులు



IPC

PAGE 1-20.pdf 4/14/08 10:03:57 AM



నెలవంక ఉత్తరాలు



IPC సాహిత్యం చదివిన మీదటే..

IPC సంస్థ వారికి నా సలాములు. నేను కడప జిల్లా రాజంపేట వాసిని. అల్‌హమ్దులిల్లాహ్ నేను ఒక ముస్లింని. నేను ఇస్లాం గురించి తెలుసుకోవాలని అనుకుంటున్నాను. నిజం చెప్పాలంటే నాకు ఇక్కడికి వచ్చిన తర్వాత నేను, మీరు (IPC) ప్రచురించిన "హృదయాల విజేత ముహమ్మద్(స)", "ఎడారి పువ్వు" పుస్తకాలు చదివి ఇస్లాం ఎలా ఆవిర్భవించినదీ తెలుసుకొన్నాను. మీరు ప్రతి నెలా ప్రచురించే "నెలవంక" పుస్తకం మన సోదరుల్ని చాలా ఆకర్షిస్తున్నది, ఈ "నెలవంక" ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. ఖుదా హాఫిజ్.

– మస్తాన్ (ముబారకియా)

అల్లాహ్ దయ

"గౌరవనీయులైన నెలవంక సంపాదక వర్గానికి హృదయ పూర్వక వందనములు. "కాలం సాక్షిగా" అను సంపాదకీయం నాకు చాలా నచ్చినది. కాలం ఎంతో విలువైనది. మనిషి అనుసరించవలసిన నాలుగు లక్షణాలు నాకు బాగా నచ్చాయి. సంపాదక వర్గానికి ధన్యవాదాలు.

కువైట్‌లో 1990లో జరిగిన సంఘటనకు కన్నీరు రాని వారు ఉండరు. కువైట్ రాజు కూడా కన్నీరు కార్చారు. ఆ సమయంలో నేను కూడా ఉన్నాను. మరల కువైట్ సిరి సంపదలతో కళకళలాడుతోంది. అది ఎవరి దయ? అది అల్లాహ్ దయే కదా! ఈ చిన్న దేశము ఎంతో మంది నిరుద్యోగులకు జీవన భృతి కలిపించుచున్నది. అందుకు ప్రతి ఒక్కరు ఋణపడి ఉంటారు. ఇలాగే కలకాలం సిరిసంపదలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించుచున్నాను.

కాపట్యరోగం గురించి ఉమ్రీ గారు చాల చక్కగా వివరించారు. ఒక్క మాటలో చెప్పాలంటే కపటులు పచ్చని పంటపొలంలో కలుపు మొక్కలు. మనిషి రూపంలో ఉండే మృగాలు. ప్రార్థనా స్థలాల్లో కూడా మానవ బాంబుగా పేలుతున్నారు. ఎంతో మంది అమాయకులు బలి అవుతున్నారు. నిద్రపోతున్న కార్యకర్తలను కూడా తట్టి లేపారు. ఒకసారి చదివితే శరీరంలో భయము కలిగే విధంగా ఉంది. ఇంత చక్కని విషయం తెలిపిన ఉమ్రీ గారికి నా సలాములు.

–అలీ (టి.సుబ్బయ్య) ఫాహీల్

తెలుగు సోదరులందరి పత్రిక నెలవంక

"నెలవంక" సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. పాఠకులకు శుభాకాంక్షలు. నెలనెలా క్రొత్త క్రొత్త శీర్షికలతో "ముస్లిం" మరియు ముస్లిమేతర తెలుగు సోదరులకు రుజుమార్గం ఏదో, ఆ మార్గాన్ని అనుసరించవలసిన అవశ్యకత ఏమిటో ఆధారాలతో సహా సున్నితమైన మందలింపులతో, దివ్యఖుర్‌ఆన్ అనువాదాలతో వివరిస్తున్న సంపాదక వర్గానికి అభినందనలు.

ఈ పత్రిక ఒక్క "ముస్లిం" వర్గానికి మాత్రమే అన్న అపోహ చాలా మంది తెలుగు సోదరులకు ఉంది. కాని ఇది సార్వజనీన పత్రిక, జ్ఞానం మరియు రుజుమార్గం, దేవుని కరుణ ఆశించే ప్రతి ఒక్కరూ తప్పక చదవ వలసిన పత్రిక. ఈ పత్రిక చదువుతున్న ప్రతి తెలుగు ముస్లిం సోదరులకు నా విన్నపం ఒక్కటే.

ఈ పత్రికను ముస్లిం, ముస్లిమేతర తెలుగు సోదరులకు పరిచయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దేవుని కరుణ రుజుమార్గం పొందే అర్హత ప్రతి ఒక్కరికీ ఉంది. కాబట్టి తప్పక ప్రతి ఒక్క నెలవంక పాఠకుడూ నెలనెలా ఈ పత్రికను ఇతర తెలుగు సోదరులకు పరిచయం చేయాలి. రుజుమార్గాన్ని, పొందే అవకాశం ప్రతి ఒక్కరికీ కల్పించమని ఈ పత్రికా ముఖంగా విన్నవించుకుంటున్నాను.

గౌరవనీయులైన అజీజుర్రహ్మాన్ గారికి, ముజాహిద్ ఖాన్ గారికి నా కృతజ్ఞతలు.

–ముహమ్మద్ అబ్దుల్ హకీం (ఉమేరియా)

ఈ దుష్ప్రచారాన్ని ఎదుర్కోండి

ఫిబ్రవరి సంచిక "దృక్పథం" నుంచి "నా జీవన జ్యోతి ఇస్లాం" వరకు అన్ని వ్యాసాలు చాలా బాగున్నాయి.

"మానవ హక్కులు – ఇస్లాం" లో ఇస్లాంలోని మానవ హక్కుల గురించి చాలా చక్కగా వివరంగా తెలియజేస్తున్నారు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే! ఇస్లాం అంటే గిట్టని వారు అబద్ధాలను ఇస్లాంకు వ్యతిరేకంగా ఆపాదిస్తున్నారు. అభాండాలు మోపుతున్నారు. ఈ వ్యాసం రాస్తున్న అబూ అతీఖ్ గారికి ధన్యవాదాలు.

అలాగే "భ్రమల వలయం"లో మౌలానా సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ గారు ముస్లిములలో చోటు చేసుకున్న ఎన్నో దురాచారాలను, మూఢనమ్మకాలను మనముందు ఉంచి జాగరూక పరుస్తున్నారు. ఆయన గారికి ధన్యవాదాలు. ఇటువంటి వ్యాసాలు ఇంకా ప్రచురించాలని కోరుకుంటున్నాను.

– అబూ సల్మాన్, ఖైతాన్ (కువైట్)

ఇంకా ...

వివిధ అంశాలపై ఎన్నో విలువైన కేసెట్లు,
ఫోల్డర్లు ఉచితంగా
సరఫరా చేయబడతాయి.



TELUGU BOOKS

కుటైట్ సిటీలోని ఐపిసి సెంటర్‌లో పాటు,
బ్రాంచ్ ఆఫీసులను కూడా సంప్రదించండి.

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE

رحمة للعالمين ...


Ext. 106

2444117

www.thelastingmiracle.com

ఆ మాట.... ప్రపంచ ప్రముఖుల నోట

ఆయన పురుషోత్తముడు



"ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో నేను ముహమ్మద్(స) కు అగ్రస్థానం ఎందుకు కల్పించానన్న విషయం పాఠకుల్లో కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు. బహుశా వారు కారణం అడగనూ వచ్చు. వాస్తవానికి యావత్తు మానవజాతి చరిత్రలో మతపరంగా, ప్రాపంచికంగా– రెండు విధాలా అసాధారణ విజయాన్ని సాధించిన మహా మనీషి ఆయన ఒక్కడు మాత్రమే."

మైకేల్ హార్ట్


"కేవలం పదేండ్ల స్వల్ప వ్యవధిలో ఓ నూతన మతానికి, నూతన సిద్ధాంతానికి, నూతన ధర్మశాస్త్రానికి, నూతన సంస్కృతికి పునాది వేయటమేగాక, యుద్ధ శాసనాలను సయితం మార్చివేసి, ఓ నూతన జాతిని నిర్మించి, సుదీర్ఘకాలం వరకు నడిచే ఓ రాజ్యాన్ని స్థాపించిన పురుషోత్తముడు ఆయన. ఇన్ని ఘనకార్యాలు సాధించిన ఆ మహామనీషి ఒక నిరక్షర కుక్షి , చదువురానివాడు! ఇంతకీ ఆయన ఎవరో తెలుసా!? ఆయనే ఇస్లాం ప్రవక్త, అబ్దుల్లాహ్ పుత్రుడగు ముహమ్మద్(స)."



దావర్ ముజాఅస్

" ముహమ్మద్ (స) తన కోసం, తన జాతి జనుల కోసం గాకుండా యావత్ప్రపంచం కోసం కారుణ్య మేఘంగా ఉన్నారు. దైవాదేశాలను అత్యుత్తమ రీతిలో నెరవేర్చిన అటువంటి వ్యక్తి చరిత్రలో ఎక్కడా కానరాడు"

డా.డి. రైట్



"ప్రస్తుతం మానవత అనుభవిస్తున్న పీడనల నుండి ముక్తి పొందాలంటే ముహమ్మద్(స) ను ప్రపంచ పరిపాలకునిగా శిరసావహించటం ఒక్కటే మార్గం."

జార్జ్ బెర్నార్డ్ షా



"ఈ కాంతి పుంజమే అరేబియాను కటిక చీకట్లలో నుంచి వెలుగులోనికి తెచ్చింది. ఆయన ద్వారానే తొలిసారిగా అరబ్బులకు జీవనం లభించింది. అనాదిగా గొర్రెల్ని మేపుకుంటూ ఎడారిలో విచ్చలవిడిగా తచ్చాడుతూ ఉండే జనుల వైపు 'నాయక శిఖామణి అగు ప్రవక్త' పంపబడ్డాడు. వారు నమ్మి నడుచుకునే ఒక సందేశాన్ని అతడు తెచ్చాడు. అంతే! ఏ కాస్త ప్రాముఖ్యం కూడా లేని ఆ జనులు లోకం దృష్టిలో ముఖ్య చర్చనీయాంశం అయిపోయారు."

కార్లయిల్

"ఏకేశ్వరోపాసన గురించి ఇస్లాం ప్రవక్త చేసిన ప్రబోధనల వల్ల అన్ని రకాల మిథ్యా విశ్వాసాల పునాదులు కదిలిపోయాయి."



మోతీలాల్ మాథుర్ ఎం.ఏ,

PAGE 2-3.pdf 4/14/08 10:06:05 AM



దృక్పథం

بسم الله الرحمن الرحيم



మహా మనీషి (స)
మహత్కార్యం

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదిన వేడుకలు జగమంతటా జరిగినాయి. సభలు, సదస్సులు నిర్వహించారు. తన్మయత్వంతో నాతులు చదివేవారు చదివితే, వినే వారు తాదాత్మ్యంతో విన్నారు. ఆ మానవ మహోపకారి (స) పై శాంతీశ్రేయాలు కురవాలని కోట్లాది మంది అనుయాయులు నిండు హృదయంతో వేడుకున్నారు. ఈ భక్తి ప్రపత్తులు, ప్రేమాభిమానాలు ప్రశంసించదగినవే. కాదని ఎవరూ అనరు.

కాని, ఈ మహామనీషి సాధించిన మహత్కార్యాన్ని మానవాళికి పరిచయం చెయ్యటానికి ఇలాంటి శుభ సందర్భాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నా మేమోనని అన్పిస్తోంది. ఇంతకీ ఆ 'మహత్కార్యం' ఏమిటి!? ఆయన్ని విశ్వనాయకునిగా నిలబెట్టిన ఆ 'ముఖ్యాంశం' ఏమిటి?

ఎందరో పుణ్యపురుషులు, ఋషులు, మునులు ప్రపంచ మానవాళికి అందజేసిన మతాన్నే ముహమ్మద్(స) కూడా అందజేశారు- సరికొత్త మతధర్మాన్ని ఆయన(స) ఏమీ పరిచయం చేయలేదు. అయితే ఆయన(స) విశిష్టత ఏమిటంటే, మతాన్ని మూఢనమ్మకాల అంధకార లోయల్లో నుంచి వెలికితీసి, క్రియాత్మక జీవితపు కాంతి శిఖరాలపై ఆవిష్కరించారు. దైవభక్తి, మతభావన అనేవి తాత్విక చర్చాగోష్ఠులకే పరిమితం కావని లోకానికి చాటి చెప్పారు. దైవభీతి, ధర్మనిష్ఠ అన్నవి సన్యాసుల ఆశ్రమాలకు, బైరాగుల మఠాలకు మాత్రమే ప్రత్యేకం కావని వక్కాణించారు.

అప్పటివరకూ వేర్వేరుగా ఉన్న (1) దైవవిశ్వాసం (ఈమాన్) (2) నైతిక సూత్రాలు (3) క్రియాత్మక జీవితం- ఈ మూడింటినీ అపురూపంగా మేళవించి ఓ సమగ్రమైన సంస్కృతికి, అవిభాజ్యమైన జీవన ఏకాంశానికి నాంది పలికారు. ఆ జీవన విధానాన్ని కేవలం కాగితం వరకే పరిమితమైన కాల్పనిక వ్యవస్థ (UTOPIA) గా కాకుండా, లోకంలో దాన్నొక క్రియాత్మక వ్యవస్థగా స్థాపించారు ఈ మహామనీషి (స).

విశ్వాసాన్ని కేవలం ఒక ఫిలాసఫీగా అవలోకనం చేస్తే సరిపోదు. ఆ విశ్వాసం (ఈమాన్) మానవజీవితంలో ఓ ప్రత్యేక నడవడికకు ప్రాతిపదిక కావాలి. విశ్వాసం స్వతహాగా ఒక విత్తనం లాంటిది. అది గనక ఒకసారి మానవ మనోభూమిలో నాటుకుందంటే, అది తన నైజం దృష్ట్యా ఓ మహా వృక్ష సృజన ప్రారంభించాలి. ఆ మహావృక్షంలోని ఒక్కొక్క కొమ్మ, ఒక్కొక్క రెమ్మ, ఒక్కొక్క ఆకు, ఒక్కొక్క పువ్వు, ఒక్కొక్క పండు ద్వారా దాని మధురామృతం జాలువారుతూ ఉండాలి అని విశ్లేషించి చెప్పారు ఈ మానవ మహోపకారి(స).

విశ్వాసం(ఈమాన్) ఆధారంగా సృజించబడే నైతికత పూజారులకు, సన్యాసులకు, పేషిమాములకు మాత్రమే పరిమితం కారాదు. దాని సత్ప్రభావం-విశాల ప్రాతిపదికపై- మానవ జీవితపు సమస్త కోణాలను ఆవరించాలి. ఒక వాణిజ్యవేత్త దైవభీతిపరుడైతే, దాని ప్రభావం అతని వాణిజ్య రంగాన్ని శాసించాలి. ఒక న్యాయాధిపతి దైవభక్తిపరుడైతే అది అతన్ని న్యాయశీలునిగా తీర్చిదిద్దాలి. ఒక పోలీసు అధికారి దైవభావన గలవాడైతే పోలీసు యంత్రాంగంలోనూ అది ద్యోతకమవ్వాలి. ఒక జాతి ప్రజ మొత్తం దైవభావన గలదైతే ఆ జాతి పౌరజీవనం అణువణువునా అది ప్రతి బింబించాలి. లేకపోతే అసలది విశ్వాసమే కాదు. అది వట్టి బూటకం! ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకునే వింత నాటకం!!" అని ఈ మహనీయులు(స) చెప్పారు.

మహాప్రవక్త ముహమ్మద్(స) పవిత్ర జీవితాన్ని పరిచయం చేయదలిచే వారు, వ్రాయదలిచే వారు నేడు ఈ కోణాలను అవలోకనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

మానవ హక్కులు : ఇస్లాం - 3

ఇస్లాం ఎంతో గట్టిగా నొక్కి వక్కాణించే విషయాలలో ప్రాణ రక్షణ హక్కు ఒకటి. అకారణంగా ఏ ప్రాణికయినా అపకారం తలపెట్టడాన్ని ఖుర్‌ఆన్ తీవ్రంగా ఖండించింది:

"న్యాయంగా తప్ప ఏ ప్రాణినీ హత మార్చకండి. అలా హతమార్చటాన్ని అల్లాహ్ నిషేధించాడు."
(బనీ ఇస్రాయీల్: 33)

అన్యాయంగా ఒక మనిషిని హతమారిస్తే అది సమస్త మానవాళిని హతమార్చటంతో సమానమని దివ్యఖుర్‌ఆన్ ఖరారు చేసింది. ఎందుకంటారేమో, ఒక మనిషి జీవనం పట్ల మన మనసులో గౌరవం లేకుండా పోయినపుడు ఒక వ్యక్తిని చంపినా, ఒక సమూహాన్ని తుదముట్టించినా ఒక్కటే. రక్త పిపాసి దృష్టిలో వీటి మధ్య తేడా ఉండదు. అవిశ్వాసం (కుఫ్ర్) తరువాత ఇస్లాంలో అత్యంత తీవ్రంగా ఖండించదగిన మహాపరాధం ఈ మానవ హత్యే. ఈ నరసంహార నిషేధాజ్ఞ పుడమిపై పాదం మోపిన ప్రాణికి మాత్రమే కాదు, మాతృ గర్భంలో ప్రాణం పోసుకున్న శిశువుకు కూడా వర్తిస్తుంది. భ్రూణహత్యను ఇస్లాం అనుమతించదు. అనివార్యమైన పరిస్థితి ఏర్పడితే తప్ప గర్భ స్రావం చేయించకూడదు. " పేదరికానికి భయపడి మీ సంతానాన్ని హతమార్చకండి. వేము వారికీ ఉపాధినిస్తాము. మీకూ ఇస్తాము" అని పరమ ప్రభువు సెలవిచ్చాడు. ఆత్మహత్యకు కూడా ఇస్లాంలో అనుమతి లేదు.

ఆత్మగౌరవం ఎంతో ముఖ్యం

అభిమానధనుడైన మనిషి ఆత్మగౌరవానికి అమితమైన ప్రాముఖ్యతనిస్తాడు. ఒక్కోసారి అతడు దాన్ని తన ప్రాణం కన్నా మిన్నగా తలపోస్తాడు. అందుకే మహనీయ ముహమ్మద్ (స) వారు ఎదుటి వ్యక్తి మానాభిమానాలను, అతని మనోమయ భావాలను దృష్టిలో ఉంచుకుని, తదనుగుణంగా వ్యవహరం చేసేవారు. ఒకసారి ఆయన రోము చక్రవర్తి హెరిక్లస్‌కు సందేశ పత్రం రాస్తూ అతన్ని "రోము పురుషోత్తముడా!" అని సంబోధించారు. అతనికింత మర్యాద ఇవ్వవలసిన అవసరమేమిటీ? అని సహచరులు సందేహపడగా, "ఇందులో ఆక్షేపణీయమైన విషయం ఏమీలేదు. రోమనులు అతన్ని ఆ విధంగానే పిలుస్తారులెండి" అని వారిని సముదాయించారాయన (స) . అంతేకాదు, రోము చక్రవర్తి రాసిన ఆ లేఖలో 'కుఫ్ర్' అనే పదానికి బదులు "ఇన్ తవల్లా" అనే పదాన్ని ప్రయోగించారు. అంటే: ఒకవేళ నీవు గనక ఇస్లాం సందేశంపట్ల వైముఖ్య ధోరణి కనబరిస్తే, నీ ప్రజలు అపమార్గం పాలైన పాపం నీపై ఉండిపోతుంది అని దీని భావం. ఇలా వ్రాసే బదులు 'కుఫ్ర్' పదం వాడి ఉంటే హెరిక్లియస్ మనసు చివుక్కుమనేది. అందుకే మహాప్రవక్త (స) ఎంతో నేర్పుగా, సున్నితంగా ఆ విధంగా సంబోధించారు.

అలాగే మీరు ఎవరింటికైనా, ఆఫీసుకైనా వెళితే ఆ ఇంటి యజమాని లేక ఆ ఆఫీసు అధికారి కూర్చునే స్థలం ప్రత్యేకించబడి ఉన్నప్పుడు మీరు వెళ్ళి అదే స్థానంలో కూర్చోకూడదు. ఒకరిని కించపరిచే విధంగా మాట్లాడకూడదు. ద్వంద్వార్థాలతో, వ్యంగంతో కూడిన మాటలు చెప్పి ఎదుటి వారిని అయోమయంలో పడవెయ్యకూడదు. అపసవ్యమైన పరాచికాలకు దూరంగా ఉండాలి. తోటివారిని మరీ ఎక్కువగా అనుమానించ కూడదు. అనవసరంగా కూపీలు లాగ కూడదు. నిరాధారంగా ఎవరిపైనా నిందలు మోపకూడదు. పరోక్షంలో అసలే నిందించకూడదు. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే వారిపై అపనిందలు మోపి వారి పరువు ప్రతిష్ఠలను మంటగలిపే ప్రయత్నం చేయకూడదు. ఒకవ్యక్తి శీలాన్ని అనుచితమైన రీతిలో శంకించి అతని మనసును గాయపరిస్తే, అన్నెం పున్నెం ఎరుగని వారిపై అన్యాయంగా అపనిందలు వేస్తే- దీనికి శిక్షగా 80 కొరడా దెబ్బలు కొట్టాలని నిర్దేశించబడింది. సమాజంలో నీలాపనిందల ధోరణిని అరికట్టాలన్నదే ఈ శిక్ష ఉద్దేశ్యం.

అలాగే మద్యపానం; మద్యం మత్తులో మునిగిన వ్యక్తికి ఎదుటివారి మానమర్యాదల గురించిన ధ్యాస బొత్తిగా ఉండదు. నోటిపై అదుపు కూడా ఉండదు. ఎదుటి వారెవరు, ఏమిటి? అని ఆలోచించకుండా పిచ్చిపిచ్చిగా వాగుతాడు. తాగి తందనాలాడుతాడు. అందుకే మహాప్రవక్త (స) మద్యపానాన్ని చెడు వ్యసనంగా ఖరారు చేశారు. మద్యాన్ని నిషేధించారు. సారా త్రాగే వారినీ త్రాగించేవారినీ, సారా అమ్మేవారినీ, కొనే వారినీ, దాన్ని సరఫరా చేసే వారిని కూడా ఆయన(స) శపించారు.

(ఇంకా వుంది)



PAGE 10-11.pdf 4/14/08 10:14:34 AM



తస్మాత్ జాగ్రత్త!



-అబ్దుల్ ఖాదర్ ఉమ్రి

విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ (ఆగ్రహానికి) భయపడండి. ప్రతి వ్యక్తీ తాను రేపటి కొరకు ఏమి సమకూర్చుకున్నాడో చూసుకోవాలి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్‌కు మీరు చేసే పనులన్నీ తెలుసు. (అల్ హష్ర్: 18)

అభిమాన సోదర సోదరీమణులారా!

ప్రళయ మహోపద్రవం తరువాత మళ్ళీ శంఖం ఊదబడుతుంది. అప్పుడు మానవులందరూ తమ తమ సమాధుల నుండి బయటికి వస్తారు. కంగారు పడుతూ పిలిచే వాని వైపునకు పరుగెత్తుతారు.

మృతులను సమాధిచేసినా, అగ్నిలో కాల్చి బూడిదను సముద్రంలో నదులలో కలిపేసినా, క్రూరమృగాలు చీల్చిచెండాడినాసరే సర్వశక్తిమంతుడయిన అల్లాహ్ తిరిగి బ్రతికిస్తాడు.

"మీరు అల్లాహ్ పట్ల తిరస్కార వైఖరిని ఎలా అవలంబించగలుగుతారు? వాస్తవానికి ప్రాణం లేని మీకు ఆయన ప్రాణం పోశాడు. మళ్ళీ మీ ప్రాణాన్ని తీసేదీ ఆయనే. తిరిగి మిమ్మల్ని బ్రతికించేదీ ఆయనే. చివరకు మీరంతా ఆయన వద్దకే మరలిపోతారు." (2:28)

అదే తీర్పుదినం. మానవులు ప్రాపంచిక జీవితంలో చేసిన కర్మల విచారణ జరిగే రోజు! మానవుల హృదయాలలో దాగి ఉన్న రహస్యాలన్నింటినీ బయటికి తీసి పరిశీలించే రోజు! మానవులు విభేదిస్తూ ఉండిన విషయాలను గురించి తీర్పు జరిగే రోజు! అదే మానవుల మధ్య పరస్పర జయాపజయముల రోజు అవుతుంది.

ఆ రోజున 8 మంది దైవదూతలు మహోన్నతుడయిన ప్రభువు –అల్లాహ్– సింహాసనాన్ని తమపై ఎత్తుకొని ఉంటారు. ఆత్మ (జిబ్రాయీలు) దైవదూతలు బారుల తీరి నిలబడి ఉంటారు. ఆ రోజున సార్వభౌమత్వం ప్రచండుడైన అల్లాహ్‌దే.

"వచ్చేశారుగా మా వద్దకు మీరు! మేము మిమ్మల్ని మొదటిసారి ఎలా పుట్టించామో అలాగే మీరు మా వద్దకు వచ్చారు. మేము మీ కర్మల విచారణకు ఎలాంటి సమయం నిర్ణయించనే లేదని మీరు భ్రమపడ్డారు" అని అంటాడు అల్లాహ్.

ఆ రోజున అల్లాహ్ తన నీడ తప్ప ఎవరి నీడా ఉండని పరిస్థితిలో ఏడు విధాల వ్యక్తులకు తన సింహాసనం నీడ ప్రసాదిస్తాడు. వారు (1) న్యాయశీలి అయిన ముస్లిం రాజు. (2) యవ్వనమంతా అల్లాహ్ ఆరాధనలో గడిపిన యువకుడు (3) మసీదు నుండి వెళ్ళిపోయినా తిరిగి మసీదుకు వచ్చే వరకు మసీదులో మనసు ఉంచే భక్తుడు. (4) కేవలం అల్లాహ్ ప్రసన్నతకోసం పరస్పరం ప్రేమించుకునే ఇద్దరు వ్యక్తులు. ప్రేమాభిమానాల వల్లనే వారిద్దరూ కలుసుకుంటారు. మనసులో ప్రేమాభిమానాలు ఉంచుకునే వారు విడిపోతారు. (5) ఏకాంతంలో అల్లాహ్‌ను జ్ఞాపకం చేసుకొని కంట తడిపెట్టినవాడు. (6) హోదా అంతస్తులు గల సౌందర్యవతి అశ్లీల చేష్టకోసం పిలిచినప్పుడు"నేను అల్లాహ్‌కు భయపడుతున్నాను" అని చెప్పి తప్పించుకునే పురుషుడు. (7) కుడి చేయి చేసిన సహాయం ఎడమ చేయికి సైతం తెలియనంత రహస్యంగా దానం చేసిన వాడు. (బుఖారీ, ముస్లిం)

ఆ రోజున అల్లాహ్ తన ప్రవక్తలనూ, ఆయనతో పాటు విశ్వసించిన వారినీ అవమానం పాలు చేయడు. సత్యవంతులకు వారి సత్యం లాభాన్ని ఇస్తుంది. దుర్మార్గులకు వారి సాకు ఏ మాత్రం ఉపయోగపడదు.

ఆ రోజున మానవులందరికీ వారు చేసుకున్న కర్మలకు పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగదు. మానవుల కర్మల్ని ఎప్పటికప్పుడు నమోదు చేసిన దైవదూతలు వాటిని అల్లాహ్ న్యాయ స్థానంలో ప్రవేశపెడ్తారు.

ఆ రోజున అల్లాహ్ ఖచ్చితంగా తూచే ధర్మ కాటా (త్రాసు)ను ఏర్పాటు చేస్తాడు. ఎవరికీ రవ్వంత అన్యాయం కూడా జరగదు. ఎవరి త్రాసు పళ్ళెం బరువుగా ఉంటుందో వారికే మోక్షం లభిస్తుంది. మరెవరి త్రాసు పళ్ళెం తేలికగా ఉంటుందో వారు ఘోరంగా నష్టపోతారు. ఆ రోజున ఎలాంటి క్రయవిక్రయాలూ జరగవు. ఎవరి స్నేహమూ ఉపయోగపడదు. ఎవరి సిఫారసూ చెల్లదు. బంధుత్వాలు గానీ, సంతానంగానీ ఏ విధంగానూ పనికిరారు. అల్లాహ్ వారి మధ్య ఎడబాటు కలిగిస్తాడు. స్నేహితులందరూ భయభక్తులు కలవారు తప్ప ఒకరికొరకు శత్రువులైపోతారు.

ఆ రోజున ఏ ఒక్కరికీ నోరు మెదిపే ధైర్యం కూడా ఉండదు– అల్లాహ్ అనుమతితో మనవి చేసుకోవడం తప్ప. ఆ రోజున కొందరు దౌర్భాగ్యులుంటారు. మరి కొందరు సౌభాగ్యులుంటారు. ఆ రోజున సజ్జనుల ముఖాలు దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉంటాయి, ఆనంద పారవశ్యంతో నవ్వులు చిందిస్తూ ఉంటాయి. దుర్జనుల ముఖాలు దుమ్ము ధూళీ కొట్టుకొని ఉంటాయి. వాటిపై నల్లని మసి ఆవరించి మాడిపోయి ఉంటాయి.

ఆ రోజున మానవునికి కనువిప్పు కలుగుతుంది. కాని ప్రయోజనం ఏమిటి? అతను "అయ్యో! నా ఈ జీవితం కొరకు నేను ముందుగానే కొంత సామగ్రిని ఏర్పాటు చేసుకుని ఉంటే ఎంత బాగుండేది!" అని వాపోతాడు.

కనుక విశ్వాసులారా! రాబోయే రేపు అల్లాహ్ పట్టు నుండి తప్పించుకోవడానికి ఏమి సమకూర్చుకున్నారో పరిశీలించుకోండి. అప్రమత్తంగా మసలుకోండి.

చెప్పుకోండి చూద్దాం

– అబుల్ హసన్

? మూడు ఆయతులు మాత్రమే ఉన్న ఆ మూడు సూరాల పేర్లు చెప్పండి?

జవాబు: సూరయె అస్ర్, కౌసర్, నస్ర్

? దేవుడు దాసునికి ప్రార్థనగా (దుఆగా) నేర్పిన సూరా ఏది?

జవాబు: సూరయె ఫాతిహా

? ఖుర్‌ఆన్ బోధనల్ని విశదపర్చే తొలి పాఠశాల ఏది?

జవాబు: మస్జిదె నబవీ. గురువులు ప్రవక్త మహనీయులు(స)

? ఖుర్‌ఆన్ పారాయణం చెయ్యక ముందు ఏ వాక్యాల్ని చదవమన్నాడు దేవుడు?

జవాబు: అవూజు బిల్లాహి మినష్ షైతానిర్రజీమ్, దాంతో పాటు బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం.

? ఖుర్‌ఆన్ పారాయణపు విశిష్టతను తెలుపండి?

జవాబు: చదివే ప్రతి అక్షరానికి బదులు 10 పుణ్యాలు దక్కుతాయి.

? ఖుర్‌ఆన్‌ను ఎలా పారాయణం చేయాలి?

జవాబు: మంచి స్వరంతో పారాయణం చేయాలి. పాటలా పాడకూడదు.

? ఖుర్‌ఆన్ పారాయణం జరుగుతున్నప్పుడు శ్రోతలు ఏం చేయాలి?

జవాబు: "నిశ్శబ్దంగా శ్రద్ధగా భక్తీ పారవశ్యంతో ఆలకించాలి.

? ఖుర్‌ఆన్‌ను అర్థం చేసుకోవడం కష్టమా?

జవాబు: ఎంతమాత్రం కాదు. స్వయంగా ఆ పరమ దాతయే ఇలా అంటున్నాడు: వాస్తవంగా మేము ఖుర్‌ఆన్‌ను సులభతరం గావించాము. మరి హితవు గరిపేవారు ఉన్నారా? (ఖమర్: 17) అని.

సీరత్ క్విజ్



షేఖ్ హబీబుర్రహ్మాన్ జామయి

(1) కాబా నిర్మాణ కార్యంలో తెగల మధ్య వివాదం ఎందుకు వచ్చింది?

జవాబు: హజ్రె అస్వద్ పవిత్రత దృష్ట్యా దానిని ప్రతి తెగవారూ తమ చేతులతోనే కాబా గోడలో అమర్చాలని పట్టు పట్టటం వల్ల గొడవ జరిగింది.

(2) గొడవ ఎన్ని రోజుల వరకు కొనసాగింది?

జవాబు: నాలుగు లేదా ఐదు రోజుల వరకు.

(3) ఈ గొడవ ఎలా సద్దుమణిగింది?

జవాబు: ఖురైషుల్లో అనుభవజ్ఞుడైన అబూ ఉమయ్య ఇచ్చిన సలహా వల్ల దూరమయ్యింది. ఆ సలహా ఏమిటంటే; రేపు ఉదయం అందరికంటే ముందు కాబాలో ఎవరు ప్రవేశిస్తారో అతన్ని తాము నిర్ణయాధినేతగా అంగీకరించి అతను తీసుకొనే నిర్ణయాన్ని అమలుపరచాలి.

(4) అందరికంటే ముందు కాబాలో ఎవరు ప్రవేశించారు?

జవాబు: దైవప్రవక్త ముహమ్మద్(స).


(5) ప్రజలు ప్రవక్త(స) ను చూడగానే ఏమన్నారు?

జవాబు: విశ్వసనీయుడు, సత్యసంధుడు అయిన ముహమ్మద్ (స) తీర్పును మేము అంగీకరించడానికి సిద్ధమే అని ముక్త కంఠంతో అన్నారు.

(6) దైవ్ర పవక్త ముహమ్మద్(స) ఈ విభేదాన్ని ఎలా దూరం చేశారు?

జవాబు: ముహమ్మద్(స) తన శాలువను నేలమీద పరిచి, నల్లరాయిని తన స్వహస్తాలతో ఎత్తి ఆ శాలువ మీద పెట్టారు. తర్వాత ఖురైషీయులను ఉద్దేశించి "అన్ని తెగలవారిలో నుండి వారి నాయకుడు వచ్చి ఈ శాలువను పట్టి పైకెత్తండి, దీని వల్ల నల్లరాయి ప్రతిష్ఠాపనా గౌరవం అన్ని తెగల వారికి సమానంగా లభిస్తుంది" అని చెప్పారు. వెంటనే ప్రతి తెగకు చెందిన నాయకుడు వచ్చి శాలువను పట్టుకొని పైకెత్తారు. ముహమ్మద్(స) ఆ నల్లరాయిని కాబా గోడలో ప్రతిష్ఠింపజేశారు. ప్రవక్త ముహమ్మద్(స) ఇచ్చిన తీర్పు పట్ల అందరూ సంతృప్తి సంతోషం వెలిబుచ్చారు. అలా ఓ పెద్ద ప్రమాదం తప్పిపోయింది.

PAGE 12-13.pdf 4/14/08 10:16:53 AM



-జి. ఓబుల్ రెడ్డి

ఓ మిత్రమా! విగ్రహాలకు మ్రొక్కకు

ఈ వాక్యములు 'నెలవంక' లో ప్రచురించాలని నెలవంక సంపాదకులను కోరుతున్నా. మీరు మాకు నెలవంక ద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలుపుతున్నందుకు ధన్యవాదాలు. జైలు లోకి వచ్చి ఎన్నో కొత్త విషయాలు మాకు బోధిస్తున్న షేఖ్ బిలాల్ గార్కి ధన్యవాదాలు.

షేఖ్ బిలాల్ గారు ఇస్లాం గురించి ఎన్నో సత్యాలు బోధించడం వల్ల నేను 3 నెలల క్రితం ఇస్లాం స్వీకరించాను. నేను ఇక్కడి నుంచి బయటికి వస్తే IPC ని చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాను. నా కోరిక నెరవేరుగాక (ఆమీన్)!

-జి. ఓబుల్ రెడ్డి, కువైట్
(సులైబియా సెంట్రల్ జైలు నుంచి)

సృష్టికర్త ఒక్కడే. సర్వలోకాన్ని, భూమిని,ఆకాశాన్ని, సూర్యుడు, చంద్రుడు గ్రహాలు, నక్షత్రాలు, నదీనదాలు,జంతువులు,వృక్షాలు,గాలి నీరు, అగ్ని, వెలుతురు, వేడిమి వీటిని మరియు పరమాణువు నుండి 'పర్వతం' వరకు నీటి బొట్టు నుండి 'మహా సముద్రం' వరకు ప్రతి దానిని సృష్టించి ప్రతి జీవరాశికి ప్రాణం ప్రోసిన 'దేవుడు' ఒక్కడే అని తెలుసుకో. విగ్రహాలు శిలలు ఇలా ముక్కోటి దేవతలు అని నమ్మి అందరినీ ప్రార్ధేయ పడడం తల వంపు కాదంటారా?

భగవద్గీత: హిందువులు విశ్వసించే దివ్యగ్రంథం భగవద్గీత ఏమి బోధిస్తుందో ముందుగా తెలుసుకుందాం.

1. **నాశరహితమైనట్టియు, సర్వోత్తమమైనట్టియు ప్రకృతికి పరమై విలసిల్లి నట్టియు నా స్వరూపమును తెలియని అవివేకులు అవ్యక్త రూపుడనగు (ప్రపంచాతీతుడగు) నన్ను పాంచ భౌతిక దేహమును పొందిన వానిగా తలంచుచున్నారు.** (గీత 7:24)

హిందువులు నమ్మే అతి ముఖ్యమయినటువంటి ధార్మిక గ్రంథాలు ఏమంటున్నాయో చూద్దాం:

1. ఆయన ఒక్కడే. ఆయన్నే ప్రార్థించండి. (ఋగ్వేదం 456:26)

2. **ఆ శక్తిమంతుని యొక్క ఎటువంటి విగ్రహ చిత్ర రూపాలు లేవు. అతని నామమే సర్వస్తోత్రము.** (యజుర్వేదము 9:40)

3. **బ్రహ్మ సూత్ర: ఏకం బ్రహ్మం ద్వితీయం నాస్తే, నేహ నా నాస్తే కించన్.**

ఉపనిషత్తులు:

1. ఎవరయితే ఈ లోకాలను తన ప్రభావంతో రక్షించి పాలిస్తాడో ఆ దేవుడు ఒక్కడే. ఓ జ్ఞానులారా! ఆయనను రెండవ వానిగా చేయడానికి ఆయన ప్రక్కన మరొకరు లేరు. (శ్వేతాశ్వతరోపనిషత్తు 3:2)

2. దేవుని రూపము ఇంద్రియాల పరిధిలో నిలవదు. కన్నులతో ఆయనను నెవ్వరూ చూడలేదు.(శ్వేతాశ్వతరోపనిషత్తు)

వేదాలు, ఉపనిషత్తులు చెప్పుకొచ్చేది ఏమంటే దేవుడు ఒక్కడే. ఆయనకు సరిసమానులు ఎవ్వరూ లేరు, ఆయనను చూడగలిగే శక్తి ఎవ్వరికీ లేదు.

దివ్యఖుర్ఆన్:

మానవులందరికీ మార్గదర్శకత్వం చూపటానికి వచ్చిన చిట్ట చివరి దైవగ్రంథం దివ్యఖుర్ఆన్‌లో ఒకే దైవభావన.

1. ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరొకదేవుడు లేడు. (తాహా– 8)
2. అల్లాహ్ దృష్టిలో కేవలం 'షిర్క్' ఒక్కటే క్షమార్హం కానిది. అది తప్ప తాను కోరిన అన్ని పాపాలను ఆయన క్షమిస్తాడు. (అన్ నిసా 4:116)
3. అల్లాహ్– ఆయన తప్ప ఆరాధ్యదైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు అనంతుడు. (బఖర:225)

ఓ మిత్రమా!

ఏదో ఒక రోజు మరణం రాక తప్పదు. దేవుని ముందు హాజరు కాక తప్పదు. అప్పుడు పశ్చాత్తాప పడి ప్రయోజనం ఉండదని దైవగ్రంథాలు హెచ్చరిస్తున్నాయి.

ఆ విధంగా దైవగ్రంథాలు బోధిస్తున్నప్పుడు మనం విగ్రహాలకు శిలలకు, పటాలకు చిల్లర దేవుళ్ళకు శిరస్సు వంచి ఎందుకు నమస్కరించాలి? ఎందుకు ఆరాధించాలి? షిర్క్ (బహుదైవారాధన) కు క్షమాపణలేదు. అల్లాహ్ షిర్క్‌ను క్షమించడు అని తెలుసుకొని కూడ ఎందుకు ప్రతి విగ్రహాన్ని ఆరాధిస్తున్నావు? ఏదో ఒక రోజు మరణం రాక తప్పదు. అప్పుడు శాశ్వతంగా నరకంలో అగ్నిలో కాలుతూ శిక్ష అనుభవిస్తూ కలకాలం ఉండవలసిందేగా!

ఓ మిత్రమా!

మానవులు అందరికి సన్మార్గాన్ని (మంచి మార్గాన్ని) చూపడానికి 'అల్లాహ్' పంపిన చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (స).

ఓ మిత్రమా!

దివ్యఖుర్ఆన్ మానవులందరికీ సత్యధర్మాన్ని చూపడానికి అల్లాహ్ పంపిన చిట్టచివరి గ్రంథం, మార్గదర్శక గ్రంథం దివ్యఖుర్ఆన్.

ఈ విధంగా అల్లాహ్‌కు మరియు అంతిమ ప్రవక్తకు మరియు దివ్యఖుర్ఆన్‌కు విధేయత చూపుతూ శాంతియుతమయిన ఇస్లాంను అవలంబిద్దాం (పద! సత్యధర్మమైన ఇస్లాం స్వీకరిద్దాం). ప్రతి మానవునికి ఒకే దేవుని ఆరాధించే సద్బుద్ధిని దేవుడు ప్రసాదించుగాక! పరలోకంలో శాశ్వతమైన స్వర్గాన్ని దేవుడు ప్రసాదించుగాక! ఆమీన్.



షిర్కుకు దూరమవ్వు



మర్యమ్ జానకి

అల్లాహ్ ధర్మ సంస్థాపన కోసం మానవుల్లోనే ఆయా కాలాలలో సత్యం నిజాయితీ, ఉత్తమ గుణగణాలు గల వ్యక్తులను తన సందేశహరులుగా ఎన్నుకొంటూ వచ్చాడు. ఈ విధంగా మొదటి ప్రవక్త మానవుల పితామహుడు అయిన ఆదం(అ) మొదలుకొని అంతిమ ప్రవక్త ముహమ్మద్(స) వరకు సుమారు 1,24000 మంది ప్రవక్తలను అల్లాహ్ ఎన్నుకున్నాడు. వీరిలో ప్రతి వక్కరికీ అల్లాహ్ మొట్టమొదటిగా తన దూత జిబ్రయీల్ ద్వారా ప్రవక్తలకు, స్వయంగానూ ప్రజలకు షిర్కుకు దూరమవ్వమని హెచ్చరించండని ఆదేశించాడు.

దానికి కొన్ని ఉదాహరణలు చూడండి:

ప్రవక్త లుఖ్మాన్ (అలై) తన కుమారుడికి చేసిన హితబోధ: "కుమారా! దేవునికి భాగస్వాములుగా ఎవరినీ చేర్చకు. నిజం ఏమిటంటే ఇతరులను దేవునికి భాగస్వాములుగా చేర్చటం పరమ దుర్మార్గం". ఇంకో చోట అల్లాహ్ ఇలా ఆజ్ఞాపించాడు: "ఇద్దరిని దేవుళ్ళుగా చేసుకోకండి. దేవుడు మటుకు ఒక్కడే". కానీ హిందువులు, ముస్లింలు కలసి జీవిస్తున్న మన దేశంలో ముస్లింల యొక్క తమ దైనందిన చర్యలు మొత్తానికి షిర్క్‌తోనే ముడిపడి ఉన్నాయి.

ఉదాహరణగా ఇక్కడ చూడండి:

(1) ఓ కార్య నిమిత్తం ఇంటి నుండి వెళ్ళేటప్పుడు ఎదురుగా ఓ వితంతువో లేదంటే పిల్లిగాని లేదా తనకు ఇష్టం లేని వ్యక్తులుగానీ ఎదురుపడితే తిరిగి ఇంటికి పోవటం మనం చూసిన విషయమే.

(2) ఇంకొంత మంది ప్రయాణం కోసం బయలుదేరే సమయంలో ఇంట్లో అమ్మకాని, కూతురుకానీ, భార్యకానీ, సోదరీ కాని ప్రయాణికుని ఎదురుగా 4 అడుగులు నడిచి సాగనంపటం చేస్తూ ఉన్నారు.

మొదటి ఉదాహరణకు అల్లాహ్ ఏమి చెపుతున్నాడో చూడండి: అల్లాహ్ మా కొరకు వ్రాసి ఉంచింది తప్ప మాకు చెడుగాని మంచి కానీ ఏ మాత్రమూ కలగదు. (తౌబా:51)

మరొక ఆయత్‌లో "ప్రతి మనిషి జాతకమూ అతని మెడకే వ్రేలాడ కట్టాము" (బనీ ఇస్రాయీల్: 13) అని అంటున్నాడు అల్లాహ్.

ఇంకా చుక్క (నక్షత్రం) తన ప్రయాణ దిశకు ఎదురుగా ఉన్న సమయంలో గర్భవతులను, చిన్నబిడ్డ తల్లులను వెళ్ళకుండా ఉంచుకోవటం ఇలాంటివి సర్వసాధారణంగా మారుమూల గ్రామాల్లో హిందువులలోనే కాకుండా ముస్లిం సమాజంలో కూడా గమనించవచ్చు.

ఏ ఆపద అయినా అల్లాహ్ అనుమతి లేనిదే ఎన్నటికీ రాదు. (అల్ తగాబున్-11) మనం ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే భూమ్యాకాశాలలో అల్లాహ్ సృష్టించిన ఏ జీవ, నిర్జీవులకు కూడా మరొక సృష్టితానికి జాతక రీత్యా మంచీ చెడులు తలపెట్టే శక్తి ప్రసాదించబడలేదు. ఒక వేళ ఏదైనా మంచి చేయాలన్నా, కీడు కలిగించాలన్నా అల్లాహ్ యొక్క ఆజ్ఞకు కట్టుబడి పని చేస్తున్నాయి.

భూమి మీద ఉన్న జీవుల మనుగడ కోసం, జీవన సౌలభ్యం కోసం ఆ కరుణామయుడు జగతిని సృష్టించాడు. కాబట్టి ముస్లిమై కేవలం నమాజ్ చేసినంతమాత్రాన విశ్వాసి కాలేరు. జీవితంలో అన్ని కోణాలలోనూ అన్ని రంగాల లోనూ అల్లాహ్‌పైన, ఆయన గుణవిశేషాల పైన విశ్వాసం అవసరం. అలాగే ఆయన దూతలు, ప్రవక్తలు, గ్రంధాలు, అదృష్టం, అంతిమ దినాన్ని ఎటువంటి సందేహం లేకుండా విశ్వసించిన వారే సంపూర్ణ విశ్వాసి అవుతారు. వీటిలో ఏ ఒక్క దానిపై నమ్మకం లేకపోయినా విశ్వాసం పరిపూర్ణం కాజాలదు.

ఇక షిర్క్ (దైవత్వంలో భాగస్వామ్యం) అనేది క్షమార్హం కాని అతి పెద్ద నేరం. సూరా అన్ నిసా 48వ ఆయతులో అల్లాహ్ ఏమంటున్నాడో చూడండి: "అల్లాహ్ క్షమించనిది కేవలం షిర్క్ మాత్రమే. అది తప్ప ఏ పాపాన్ని అయినా తాను ఇష్టపడిన వారి కొరకు క్షమిస్తాడు."

షిర్క్‌ను పదలిపెట్టండి. అల్లాహ్ అనుగ్రహాలకు పాత్రులవ్వండి. స్వర్గానికి యోగ్యులవ్వండి. శాశ్వత సుఖభోగాలకు అర్హులవ్వండి.



ఇక షరీయతు సబబు గురించి అంటారా! అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "(అల్లాహ్ తనపై విధించిన వాటిని నెరవేర్చక) మీ మాటలకు ఎదురు చెప్పి తిరగబడతారని భయమున్న స్త్రీలకు (నయాన భయాన) నచ్చ జెప్పండి. (అలా దారికి రాకపోతే) వారిని మీ పడకల నుండి వేరు చేయండి. (అప్పటికీ తమ వైఖరిని మార్చుకోకపోతే) కొట్టండి (నిసా:34). జర్‌బున్ గైర్ ముబర్‌హ్ అన్నారు ప్రవక్త శ్రీ (స). అంటే నొప్పి కలగించని దెబ్బ అని అర్థం. హదీసు వేత్తలు దాన్ని చాలా తేలికపాటి దెబ్బ అన్నారు. అంటే మిస్వాక్ పుల్ల లాంటి గాయం చేయని వస్తువుతో కొట్టాలి అన్నారు.



(ఇంకా వుంది)

PAGE 14-15.pdf 4/14/08 10:18:10 AM



ఆలుమగలు కలకాలం కలసి ఉంటేనే సుఖం

ఇస్లామీయ గృహ రక్షణ చట్టం

భార్యాభర్తల మధ్య ఉండవలసిన ప్రేమానురాగాలు వారి అందంపైగానీ, తెలివి తేటలపైగానీ, ఆస్తి అంతస్తులపై గానీ ఆధారపడి ఉండవు. కేవలం ఒకర్నొకరు అర్థం చేసుకోవటం పైనే ఆధారపడి ఉంటాయి. స్త్రీ, పురుషులు ముఖ్యంగా దంపతులు ఒకర్నుంచి ఒకరు ఆశించేవాటిని 'ఎమోషనల్ నీడ్స్' అంటారు.

అయితే తమ అసంతృప్తికి కారణం అవతలివారేనని దంపతులిద్దరూ భావిస్తారు. ఆమె (అతను) మారితే బావుణ్ణు అని ఇద్దరూ అనుకుంటారే గాని 'తాను మారితే బావుణ్ను' అని ఏ ఒక్కరూ అనుకోరూ . ఈ కారణంగానే

వారి దాంపత్యజీవితం ఆనంద రహితం అవుతుంది. కోపం అనేది స్త్రీ పురుషులిద్దరికీ సహజమే. మనిషి స్వభావం వ్యక్తిత్వాన్ని బట్టి ఆవేశం భిన్నరూపాలు ధరిస్తుంది. కొందరు పురుషులకు నోరుకన్నా ముందు చెయ్యి లేస్తే, ఇంకొందరికి కాలు లేస్తుంది. మరికొందరైతే చేతిలో ఏదుంటే అది విసురుతారు. స్త్రీ కూడా భర్త కోపంగా ఉన్నాడంటే, అతనికి బైట సమస్యలు అనేకం ఉండొచ్చు అని మృదువైఖరిని అవలంబించడానికి బదులు 'నేనేం తక్కువ తిన్నదాన్నా' అంటూ పెట్రేగిపోతే ఇక ఇల్లు రణరంగంగా మారడమేకాక, నరకాన్ని తలపిస్తుమది.

ఈ కోపతాపాలు, ఆగ్రహావేశాలు, పంతాలు పట్టింపుల వల్ల ఎన్ని కుటుంబాలు విచ్ఛిన్న మయ్యాయో, మరెన్ని జీవితాలు మధ్యలోనే ముగిసిపోయాయో!!

"భారత దేశంలో సగటున ప్రతి సెకనుకీ నలభై ముగ్గురు స్త్రీలు భర్త చేత కొట్టబడుతూ ఉంటారు. ప్రపంచం మొత్తం మీద ఎక్కడో ఒక చోట సెకండుకోసారి మగవారికి భార్య కొట్టడం జరుగుతుంది అన్న అంచనా ప్రకారం కోపగించుకోవడం, కొట్టడం లాంటివి ఎక్కువగా పురుషుడి తరఫు నుంచే జరుగుతాయి అని అవగతం అవుతుంది. కనుక షరీయతు ఈ విషయంలో ఏం తీర్పు ఇచ్చిందో తెలుసుకుందాం...

"వారి (స్త్రీల) పట్ల సద్భావంతో మెలగండి (అన్ నిసా:19). దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: "ఉత్తమ నడవడిక గలవారే పరిపూర్ణ విశ్వాసులు. మీలో తమ స్త్రీలపట్ల మంచిగా మెలిగే వారే అందరికన్నా శ్రేష్ఠులు"

(తిర్మిజీ)

పుట్టుక రీత్యా స్త్రీ పురుషుడికన్నా కొన్ని విధాల బలహీనురాలు. కనుక పురుషులు వారి పట్ల సహనంతో వ్యవహరించాలి. ప్రతి చిన్న విషయానికి వారిని నిలదీయకుండా సాధ్యమైనంతవరకు సడలింపుల వైఖరిని అవలంబించాలి. వారివల్ల జరిగే పొరపాట్లను విశాల హృదయంతో మన్నించాలి. అందుకు దైవప్రవక్త(స) జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన (స) ఏనాడూ తన ఏ సతీమణిని కొట్టలేదు. ఆఖరికి సేవకురాలితో కూడా కసురుకుంటూ దురుసుగా ప్రవర్తించలేదు.

ఫాతిమా బిన్త్ ఖైస్ అనబడే స్త్రీ "నన్ను ముఆవియా(ర) మరియు అబు జహమ్ వివాహం చేసుకోవాలన్న ఉద్దేశంతో ఉన్నారని తెలిసింది, మీ సలహా ఏమిటి?" అని దైవప్రవక్త(స) గారిని అడిగింది. దైవప్రవక్త(స) "అబూ జహమ్ భుజం మీద నుండి కర్ర దిగదు. ఇక ముఆవియా అంటావా, పాపం పేదవాడు. అతనికి ఎలాంటి సంపదా లేదు. నువ్వు ఉసామా బిన్ జైద్ (రజి) ను మనువాడు" అన్నారు. ముందు కాస్త ఊగిసలాడినా ఆమె తర్వాత ఆయన్నే వివాహమాడింది. అల్లాహ్ వారిరువురి జీవితంలో ఎన్నో శుభాలు ప్రసాదించాడు.

(షర్హుల్ నవవీ పుట: 10 పే:97)

ఈ హదీసులో దైవప్రవక్త(స) అబూ జహమ్‌ని పెళ్ళి చేసుకోమని పురమాయించ లేదు. కారణం: ఆయన స్త్రీలను అధికంగా కొట్టేవారు గనక హజ్రత్ ఆయిషా(ర) గారి కథనం ప్రకారం: సహల్ కూతురు హబీబా అనే స్త్రీ సాబిత్ బిన్ ఖైస్ దగ్గర ఉండేది. ఓ రోజు అతను భార్యను కొట్టి ఆమె కాలో, చెయ్యో విరిచేశాడు. తెల్లవారాక ఆమె ప్రవక్త(స) గారి వద్దకు వచ్చి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదును విన్న ప్రవక్త(స) సాబిత్‌ను పిలిపించి "ఆమె నుండి కొంత సొమ్మును తీసుకుని ఆమెను వదిలెయ్యి" అన్నారు. అది విన్న సాబిత్ ఇది సమంజసమేనంటారా? ఓ దైవప్రవక్తా! అని విన్నవించుకోగా 'అవును సమంజసమే' అన్నారు దైవప్రవక్త(స). అయితే నేను ఆమె పేర రెండు తోటలు రాసి వున్నాను. ప్రస్తుతం అవి తన అధీనంలోనే ఉన్నాయి.(నన్నేం చేయమంటారు?) అన్నాడు సాబిత్. సరే. అవి తీసుకోని ఆమెను వదిలెయ్యి అని ఆజ్ఞాపించారు ప్రవక్త శ్రీ (స). అలా తను ఆమెకు 'ఖులా' ఇచ్చేశాడు (అబూ దావూద్- హసన్). ఈ హదీసు వెలుగులో ఇమామ్ బగవీ (రహ్మ) ఇలా తీర్మానించారు: "భర్త స్త్రీని అన్యాయంగా, లేదా తీవ్రంగా బాదినట్లయితే స్త్రీ అతన్నుంచి ఖులా పొందగలదు."

తెలుగు ముస్లిం అసోసియేషన్ ఆధ్వర్యంలో
కువైట్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు











25-02-2008 వ తేదీ సోమవారం నాడు **"తెలుగు ముస్లిం అసోసియేషన్"** ఆధ్వర్యంలో కువైట్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కువైట్ సిటీకి 60 కిలో మీటర్ల దూరంలో వున్న కబ్ద్ (ఎడారి ప్రదేశం) లో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. 180 మంది స్త్రీలు, పురుషులు, బాలలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ వేడుకులకు ఛీఫ్ కన్వీనర్‌గా వ్యవహరించిన జనాబ్ ముహమ్మద్ హనీఫ్ గారు మొత్తం కార్యక్రమాన్ని మూడు భాగాలుగా విభజించారు. (1) ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:00 వరకు క్రీడాపోటీలు నిర్వహించారు. (2) మధ్యాహ్నం 2:00 గంటల నుండి 3:15 వరకు ఉపన్యాసాలు జరిగాయి. (3) సాయంత్రం 3:30 నుండి 4:30 వరకు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీ పెట్టబడింది.

స్త్రీల ప్రోగ్రాం వేరుగా జరిగింది. క్రీడా పోటీలకు జనాబ్ షౌకత్ నాయకత్వం వహించగా, ఉపన్యాసాల సిట్టింగ్‌కు జనాబ్ నేమతుల్లా కన్వీనర్‌గా వ్యవహరించారు. క్విజ్ ప్రోగ్రాంను జనాబ్ షేఖ్ రియాజ్ పర్యవేక్షించారు.

ఈ పిక్నిక్ ప్రోగ్రామంతటికీ IPC దాయీలైన శ్రీ షేఖ్ బిలాల్, శ్రీ నజీబుద్దీన్ ఖాన్‌లు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. IPC దాయీలైన మౌలానా అబ్దుల్ ఖాదిర్ ఉమ్రీ, మౌలానా హబీబుర్రహ్మాన్ జామయి సభికులనుద్దేశించి ప్రసంగించారు. IPC దాయి మౌలానా షేఖ్ అబ్దుస్సలాం ఉమ్రీ తదితరులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. నెలవంక సంపాదకులు శ్రీ ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ క్విజ్ ప్రోగ్రాంని కండక్ట్ చేసి, విజేతలకు బహుమతులు అందజేశారు.

అసోసియేషన్ సభ్యులైన బ్రాదర్ ముహమ్మద్ గౌస్, ఎన్.మస్తాన్, అబ్దుల్ అజీజ్ ఖాద్రి, కౌసర్, నజీర్ ప్రభృతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించారు.





PAGE 16-17.pdf 4/14/08 10:24:37 AM




ఇండియన్ ముస్లిం అసోసియేషన్ (IMA) సారధ్యంలో
బ్రహ్మాండమైన పిక్నిక్ ప్రోగ్రాం-2008











ప్రతి యేటా ఆనవాయితీగా కువైట్‌లో **"ఇండియన్ ముస్లిం అసోసియేషన్ (IMA)"** ఆధ్వర్యంలో నిర్వహించబడే పిక్నిక్ ప్రోగ్రాం మార్చి 21 వ తేదీ శుక్రవారం నాడు కువైట్ సిటికి 85 కిలోమీటర్ల దూరంలో వున్న నువైసిబ్ ఎడారి ప్రదేశంలో విజయవంతంగా జరిగింది. ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు జరిగిన ఈ ప్రోగ్రాంలో ఇండియన్ కమ్యూనిటీకి చెందిన వందలాది మంది కుటుంబసమేతంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించబడిన క్రీడాపోటీలు, ఉర్దూ ముషాయిరా, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన జనాబ్ ఖాజా ఆరిఫుద్దీన్ గారు ముషాయిరా కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ఉర్దూ కవి జనాబ్ సయీద్ రోషన్ ఈ ముషాయిరాకు అధ్యక్షత వహించారు.

IMA యూత్ వింగ్ నేతృత్వంలో ప్రదర్శించబడిన నాటికలు, క్విజ్ పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. చివర్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన IPC సందేశ విభాగం మేనేజర్ అబూ అనస్ ప్రసంగిస్తూ "కమ్యూనిటీ వారిలో పరస్పరం ప్రేమానురాగాలను, సహకార భావాన్ని పెంపొందింపజేయటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయ"ని చెప్పారు.

IMA అధ్యక్షులు జనాబ్ ముహమ్మద్ అస్లం కార్యక్రమాన్నంతటినీ పర్యవేక్షించగా, సయ్యద్ అహ్మద్ అలీ, ఇక్బాల్ గార్లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి తోడ్పడిన కార్యకర్తలందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



వారిపై దేవుడు మరియు దైవప్రవక్త తరఫున యుద్ధ ప్రకటన జరిగినట్లేనని పై వచనాలలో స్పష్టం చేయబడింది. (అల్లాహ్ రక్షించుగాక!)

మతో పాఠం

వడ్డీ సొమ్ము తినేవారి గురించి ఇంతటి తీవ్రమైన హెచ్చరిక రావటం ఆలోచించదగినది. పెద్దపెద్ద పాపాలకు పాల్పడిన వారి కోసం కూడా ఇంతటి తీవ్రమైన హెచ్చరిక రాలేదు. మద్యం సేవించే వారున్నారు, వ్యభిచారం చేసే వారున్నారు; హత్యలు చేసే వారున్నారు. ఇవన్నీ నిషిద్ధాలే. పెద్ద పెద్ద అపరాధాలే. దైవ సమక్షంలో ఈ పాపాలకు పాల్పడిన వారికి శిక్ష లభించడమూ తథ్యమే. కాని దేవుని తరఫున, దైవప్రవక్త తరఫున యుద్ధం ప్రకటించబడే వార్నింగ్ ఒక్క వడ్డీ సొమ్ము తినేవారి విషయంలోనే ఇవ్వబడింది. దీన్ని బట్టి ఇదెంత తీవ్రమైన, అనహ్యకరమైన పాపమో ఊహించవచ్చు.

రెండు విరుద్ధ స్వభావాలు

దానధర్మాలు ఎదుటివారి నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా చేయబడతాయి. వడ్డీ దీనికి భిన్నమైనది. ఎలాంటి మొహమాటం లేకుండా ఎదుటివారి నుండి వడ్డీ సొమ్ము రాబట్టడం జరుగుతుంది. రెండు పనులు చేసేవారి సంకల్పంలో వైరుధ్యం ఎందుకు ఉందంటే దానమిచ్చేవాడు పుణ్యార్జన లక్ష్యంతో, దేవుని మెప్పును పొందే ఉద్దేశ్యంతో ఇస్తాడు. ఈ పవిత్ర ఆశయం కోసం అతడు తన ఐశ్వర్యం కర్పూరంగా కరిగిపోయినా చింతించడు. కాని వడ్డీ పుచ్చుకునేవాడు!? అతడు పొద్దస్తమానం దొడ్డి దోవలో సంపదను పోగు చేసేందుకు తహతహలాడుతుంటాడు. అందుకే అటువంటి సంపదను అల్లాహ్ అసహ్యించుకుంటాడు. ఈ కారణంగా ఈ సంపదలోని శుభం లేక వికాస గుణం (బరకత్) మటుమాయమైపోతుంది. శుభం లేని సొమ్ము వడ్డీ సొమ్ము. ప్రజల కడుపులు కొట్టి సంపాదించే ఈ అధర్మమైన సొమ్ము అట్టే కాలం నిలవదు కూడా. పెద్ద పెద్ద కోటీశ్వరులు, వడ్డీ వ్యాపారులు చూస్తుండగానే దివాలా తీసి రోడ్డున పడటం చూస్తుంటాము. అంటే; వడ్డీలేని వ్యాపారాలకు నష్టం రాదని కాదు. వ్యాపారంలో లాభనష్టాలు సహజం. కాని శిఖరాగ్రాన ఉన్నవారు ఒక్కసారిగా అధఃపాతాళానికి పడిపోవటం, నిన్న కోటీశ్వరుడిగా ఉండి నేడు ఒక్కొక్క రూపాయి కోసం దేవురించటం వంటి ఉదాహరణలు మనకు వడ్డీ లావాదేవీల్లో, జూదం సట్టాల అడ్డాలలోనే కనిపిస్తాయి.

నిజం చెప్పాలంటే మనిషికి శాంతిని, తృప్తినీ, హాయినీ, గౌరవాన్ని ప్రసాదించే ఐశ్వర్యమే సిసలైన ఐశ్వర్యం. అతని ఐశ్వర్యం అతని జీవితానికి సార్థకతను చేకూర్చగలగాలి. తన ఆస్తి వల్ల తనకు కలిగిన లాభమే తన సంతతికి కూడా కలగాలని మనిషి అభిలషిస్తాడు. అతని ఈ అభిలాష ఎంతో సహజం కూడా. వాస్తవానికి ఈ సుఖశాంతులు ఎవరికయినా వారి ఆస్తి వల్ల ప్రాప్తిస్తే అది కొద్ది ఆస్తి అయినప్పటికీ ఎంతో విలువైనది. శుభవంతమైనది. నిజానికి శుభము, సమృద్ధి అంటే ఇదే. మరే వ్యక్తి ఈ శుభానికి నోచుకోకుండా పోతాడో అతడి సంపద పరిమాణం రీత్యా చాలా ఎక్కువే అయినప్పటికీ యదార్థానికి అది తరిగిపోయింది.

ఖైశాఖికి సంకేతం!

పైకి అది పెరుగుతున్నట్లు కానవస్తుంది. కాని అది పెరుగుదల కాదు. అది బలుపు కాదు వాపు. వ్యాధి మూలంగా ఒక్కొక్కప్పుడు మనిషి శరీరం విపరీతంగా బరువు పెరుగుతుంది. వివేకవంతుడైన మనిషి ఎవరూ ఆ 'బరువు'ను ఆరోగ్యానికి ఆనవాలుగా భావించడు. ఎందుకంటే ఈ 'పెరుగుదల' వినాశానికి సంకేతం అని అతనికి తెలుసు. వడ్డీ సొమ్ము కూడా ఇంతే. వడ్డీని ఆర్జించే వాని సంపద ఎంతగా పెరుగుతున్నట్టు కానవచ్చినా దాని శ్రేయోవికాసాలకు ఆతడు నోచుకోకుండా పోతాడు.

ఇక్కడ కొంతమందికి సందేహం కలగవచ్చు. నేటి వడ్డీ వ్యాపారులు ఆనంద డోలికల్లో తేలియాడుతున్నారే! వారు పెద్ద పెద్ద మేడల్లో, ఎయిర్ కండీషన్డ్ భవనాలలో సేద తీరుతున్నారే! సుఖ సౌఖ్యాలనిచ్చే సకల వస్తుసామగ్రి వారి వద్దనే ఉంది కదా! అవసరానికి మించిన నౌకర్లు వారి దగ్గరే ఉన్నారు. కోరుకున్న రాజభోగాలు అన్నీ వారి స్వంతమై ఉన్నాయి. మరి అటువంటప్పుడు వాళ్ళు ఈ సొమ్ము నుండి లబ్ధి పొందడం లేదని ఎలా అంటారు? అని ప్రశ్నించవచ్చు.

అయితే ఇక్కడ విస్మరించరాని విషయం ఒకటుంది. సౌఖ్య సామగ్రి వేరు 'సౌఖ్యం' వేరు. సౌఖ్యాన్నిచ్చే సామగ్రి కర్మాగారాల్లో తయారయి, మార్కెట్లలో అమ్ముడు అవుతుంది. కాని 'సౌఖ్యం' అనేది ఉంది చూశారు, అది ఏ ఫ్యాక్టరీలోనూ తయారు కాదు. అది ఏ మార్కెట్టులోనూ విక్రయించబడదు. అది పరమ ప్రభువు తరఫున ప్రసాదించబడే 'దయానుగ్రహం'. అది ఎంత ఖరీదైనదంటే మనిషి తన దగ్గరున్న సర్వస్వాన్ని అర్పించి కూడా కొనలేకపోతాడు. ఒక్క నిద్ర ప్రసాదించే సుఖాన్నే తీసుకోండి. దాన్ని పొందడం కోసం మనిషి ఖరీదైన బంగళా కట్టగలడు. ఖరీదైన ఫర్నీచర్‌ను సమకూర్చుకోగలడు. సుతిమెత్తని పరుపులను, కళ్ళు చెదిరే కార్పెట్లను కొనగలడు. గాలి, వెలుతురు నిరంతరాయంగా ఉండే ఉద్దేశ్యంతో జనరేటర్‌ను కూడా తెచ్చుకోవచ్చు. కాని ఇంత చేసినా ఆ ఇంటి యజమానికి తియ్యని నిద్ర పట్టగలదని గ్యారంటీ ఏమైనా ఉందా? ఎంత మాత్రం లేదు. మీకు నమ్మకం కుదరకపోతే సౌఖ్యసామగ్రిని పుష్కలంగా సమకూర్చుకున్న వారి గురించి సర్వే చేయండి. వేలాది మంది మీకు నెగెటివ్ సమాధాన మిస్తారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల ప్రజల్లో 75% మంది నిద్ర మాత్రలు మింగి పడుకుంటారని నివేదికలు తెలుపుతున్నాయి. కొన్ని సందర్భాల్లో నిద్రమాత్రలు కూడా పని చేయమని మారాం చేస్తాయి. ఇతరత్రా సుఖాల సంగతి కూడా ఇంతే. మీరు డబ్బులు తగలెట్టి విలాస సామగ్రిని కొనుక్కురావచ్చు. కాని విలాసవంతమైన ఆ జీవితం మీకు ప్రాప్తించే ష్యూరిటీ లేదు.

ఈ పూర్వరంగంలో విషయాన్ని పరికిస్తే మీకే బోధపడుతుంది– వడ్డీ కాముకుల అంగట్లో అన్నీ ఉంటాయి గాని వారికి కావలసిన సుఖం, శాంతి, తృప్తి మాత్రం కరువైపోతాయని! వారు కోటిని కోటిన్నరగా, కోటిన్నరని రెండు కోట్లుగా మార్చాలని పరితపిస్తుంటారే తప్ప తమ ఆయురారోగ్యాల చింత కూడా వారికి ఉండదు. ఆలుబిడ్డలు వారితో కొన్ని క్షణాలైనా గడపాలని పరితపించిపోతుంటారు. కాని ఆ మధుర క్షణాల కోసం కూడా వారికి టైం దొరకదు. ష్టెట్ల కోసం పరుగులు తీస్తుండటం, గాల్లో విహరించటంలోనే వారి జీవిత కాలం గడచిపోతుంది. ఆ విధంగా వారు సుఖపడే సామగ్రినయితే ప్రోగుచేస్తారు. కాని సుఖపడలేక పోతారు.

(ఇంకా వుంది)

PAGE 18-19.pdf 4/14/08 10:22:48 AM



- మౌలానా మహమ్మద్ తఖీయుద్దీన్

వడ్డీ





పూర్వ రంగం

'వడ్డీ' ని దివ్యఖుర్‌ఆన్‌లో 'రిబా'గా పేర్కొనటం జరిగింది. రిబా అంటే 'అధికం' లేక 'అదనం' అనే అర్థాలు వస్తాయి. అరబ్బులు ఈ పదాన్ని అధిక సొమ్ము అన్న భావంలో వాడేవారు. అంటే ఒక వ్యక్తి మరో వ్యక్తికి ఒక నిర్ణీత మొత్తాన్ని ఒక నిర్ణీత గడువు వరకు రుణంగా ఇచ్చి దాన్ని పుచ్చుకునే సమయంలో అసలుతో పాటు ఒప్పందం ప్రకారం మరి కొంత అదనపు మొత్తం వసూలు చేసేవాడు. దీన్నే మన నాట 'వడ్డీ'గా వ్యవహరిస్తాము.

ఈ వడ్డీ వ్యవస్థ ఈ శతాబ్దికి చెందింది కాదనీ, తరతరాలుగా ఇది మానవ సముదాయాల్లో ప్రేళ్లూనుకొని ఉందని తెలుస్తోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు, జాతుల మాదిరిగా అరబ్బులలోనూ వడ్డీ లావాదేవీలు కొనసాగేవి. మన దేశంలోని వడ్డీ వ్యాపారులు, వడ్డీ మార్వాడిల వలెనే అరేబియాలో కూడా పెట్టుబడిదారులు వడ్డీ వ్యాపారాన్ని తమ ప్రధాన వృత్తిగా ఎన్నుకునేవారు. రుణగ్రస్తుడు నిర్ణీత గడువులో రుణం చెల్లించలేకపోతే, గడువును పొడిగించి చక్రవడ్డీ తరహాలో మరింత అదనపు సొమ్మును రాబట్టేవారు. తత్కారణంగా ఒకవైపు బాకీదారుల బాకీ నానాటికి పెరిగిపోతుంటే మరోవైపు వడ్డీ ఆసాములు పేద ప్రజల రక్తం పీలుస్తూ కోట్లకు పడగలెత్తేవారు.

ఇస్లాం ధైర్యానికి విరుద్ధం వడ్డీ

కాగా; ఈ పోకడ ఇస్లాం స్వభావ స్వరూపాలకు ఎంతకీ సరిపడదు. అది ప్రబోధించే సిద్ధాంతానికి వడ్డీ విరుద్ధమైనది. ఇస్లాం అభాగ్య జీవుల్ని ఆదుకోమనీ, పేదవారికి సహాయపడమనీ, అగత్యపరుల అక్కరలు తీర్చమనీ అంటుంది. పైగా ఈ పనులన్నీ ప్రాపంచిక పరమార్థాలతో గాకుండా దైవప్రసన్నతను, పారలౌకిక ప్రయోజనాలను ఆశించి చేయాలని ప్రబోధిస్తోంది.

సకల రుగ్మతలకు మూలమైన మద్యపానాన్నుండి జన సామాన్యాన్ని రక్షించడానికి దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్ మరియు దైవ ప్రవక్త(స) ప్రవచనాలు అంచెలవారీ విధానాన్ని అనుసరించినట్లే వడ్డీ అనే క్రూరాతిక్రూరమైన ఆచారాన్ని రూపుమాపడానికి యుక్తితో, సావధానంతో కూడిన వైఖరిని అనుసరించటం జరిగింది. మొదట్లోఒక్కసారిగా వడ్డీని నిషేధిస్తున్నట్లు ప్రకటిస్తే ప్రజలకు అది మింగుడు పడేది కాదేమో! అందుకే సకారాత్మకమైన పద్ధతిలో **"మీరు సంపదను దైవమార్గంలో ఖర్చు పెట్టండి, పేద ప్రజలకు సహాయం చేయండి, బలహీనులను ఆదుకోండి, అగత్యపరుల అవసరాలను తీర్చండి; దయ, జాలి, త్యాగం, దాతృత్వం వంటి ఉన్నత నైతిక సుగుణాలను అలవర్చుకోండి"** అని వారిని మానసికంగా సన్నద్ధుల్ని చేయటం జరిగింది.

మీరు ఎల్లకాలం ఇక్కడ ఉండరు. మీరు నశించినట్లే సిరిసంపదలు కూడా నశిస్తాయి. కాబట్టి అశాశ్వితమైన ఈ ఆస్తిపాస్తుల్ని వెచ్చించి శాశ్వతమైన పరలోక సాఫల్యాన్ని, స్వర్గలోక సుఖాలను సంపాదించండి. ఖారూన్ వంటి ధన పిపాసకులకు పట్టిన గతిని చూసైనా గుణపాఠం నేర్చుకోండి అంటూ ఒక్కొక్క వాస్తవాన్నీ వారి దృష్టికి తీసుకురావటం జరిగింది.

ఈ ఉపదేశాలు క్రమక్రమంగా ప్రజల మనోభావాలపై ప్రభావం చూపసాగాయి. స్వార్థమే పరమార్థంగా జీవించే ప్రజలు సొసైటీలోని సాటి సోదరుల కష్టాలను సానుభూతితో అర్థం చేసుకోసాగారు. శాశ్వితమైన స్వర్గసుఖాల ముందు ప్రాపంచిక తళుకు బెళుకులన్నీ అల్పంగా కనిపించసాగాయి. సమాజంలో నిర్మాణాత్మకమైన ఈ కృషి జరిగిన మీదట నిర్దాక్షిణ్యమైన ఈ 'వ్యాపారాన్ని' నిషేధించే చట్టం ప్రవేశ పెట్టబడింది. సూరె బఖరాలోని ఈ ఆయతుల (ఆయత్ నె: 275-280) ద్వారా ఇస్లాంలో వడ్డీ శాశ్వతంగా నిషేధించబడింది.

గతంలో జరిగిందేదో జరిగిపోయిందనీ, ఇక మీదట ఎవరయినా ఈ ఆజ్ఞను లెక్కచేయకపోతే **వారు అల్లాహ్ మరియు ప్రవక్తకు బద్ధ విరోధులవుతారనీ, అటువంటి**

కాపట్య లక్షణాల్లోని ఓ లక్షణంగా అబద్ధాన్ని పేర్కొన్నారు ప్రవక్త ముహమ్మద్ (స). అవి:

(1) కపటి– అతనికి ఏదైనా వస్తువు అప్పగిస్తే ద్రోహానికి పాల్పడతాడు.

(2) నోరు తెరిస్తే అబద్ధం చెబుతాడు.

(3) మాట ఇచ్చి తప్పుతాడు.

(4) గొడవకు దిగితే (పచ్చి బూతులు తిడుతూ) నోరు పారేసుకుంటాడు.' **(ముస్లిం)**

అయితే నేడు అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే– పాశ్చాత్య మోజులో పడి, గాడి తప్పి ప్రవర్తిస్తోంది మన యువతరం. మానవ జీవితాల్లో వెగటును నింపి, మానవతను ఛిన్నాభిన్నం చేసి, జీవితాల్లో శాంతి తృప్తి అన్నవి లేకుండా చేసిన పాశ్చాత్య విష సంస్కృతి నేటి మన యువతరానికి ప్రోగ్రసివ్‌గా,నాగరికతగా తోచడం కడు శోచనీయం! పాశ్చాత్య సంస్కృతి నుండి దిగుమతి చేసుకున్న మరో ఫూల్ ఆచారమే 'ఏప్రిల్ ఫూల్'!

ఈ వెర్రి పోకడ కారణంగా ఎంత మంది ప్రజలు మనోక్షోభకు గురయ్యారు? ఎంత మంది మానమర్యాదలు మంటగలిశాయి? ఎన్ని ఆర్థిక నష్టాలు జరిగాయి? ఎందరి జీవితాలు ఈ పెనుభూతానికి బలయ్యాయి? పైపై దృష్టిగలవారికి విడమరచి చెప్పినా ఇది బోధపడదు. ఇలా చేసే వారి వైఖరిని ప్రవక్త (స) తీవ్రంగా ఖండించారు. "ప్రజల్ని నవ్వించేందుకు అబద్ధమాడే వ్యక్తి నాశనంగాను, నాశనంగాను" అని గర్హించారు. హాజ్రత్ ఉమర్ (ర.జి) గారు ఇలా అభిప్రాయ పడ్డారు: 'విశ్వాస శిఖరానికి చేరుకోవాలంటే– మాట వరుసకైనా, అబద్ధం అనకూడదు. హద్దు మీరిన పరిహాసం వల్ల మనిషి ప్రతిష్ఠ దెబ్బ తింటుంది. ఇతరుల్ని అపహాస్యం పాలుజేసి నవ్వుకునే వ్యక్తి కన్నా– తన పరలోక జీవితాన్ని నాశనం చేసుకునేవాడు మరొకడుండడు.

ఇక ప్రియప్రవక్త(స) వారి విషయానికొస్తే– అప్పుడప్పుడు మహాప్రవక్త(స) వారి మాటల్లో హాస్యం తొణికిసలాడేది అన్న మాట నిజమే. అయితే ఆయన(స) చెప్పే ప్రతి మాటలోనూ సత్యం ఉట్టిపడుతూండేది. తరచూ ఆయన(స) "నేను హాస్యం చేసినా సత్యమే పలుకుతాను" అనేవారు. పోతే శిక్ష అంటారా! మేరాజ్ సందర్భాన ప్రవక్త(స) చూసిన అనేక దృశ్యాల్లోని ఒక దృశ్యానికి వివరణ చెబుతూ దైవదూతలు ఇలా అభిప్రాయపడ్డారు: "మేము సమీపించిన మూడవ వ్యక్తి –అతని దవడను, ముక్కు రంధ్రాన్ని, కంటిని, మెడ వెనుక భాగం వరకూ చీలేయబడుతూ ఉంది. అతడు ఎవరంటే– ఉదయం తన ఇంటి నుండి బయలుదేరినప్పటి నుంచి అబద్ధాలు చెబుతూ (తిరుగుతూ) ఉండేవాడు. అతడు చెప్పిన అబద్ధాలు (లోకం) నలుదిక్కులా (ఆకాశం అంచులదాక) వ్యాపించేవి." (బుఖారీ)

ఇతరులు మనల్ని ఆట పట్టించటాన్ని, అవహేళన చేయటాన్ని మనం ఎలాగైతే ఇష్టపడమో, మనం ఇతరుల్ని అపహాస్యం చేయడం, ఆట పట్టించడం, ర్యాగింగ్ చేయడం వారికీ సుతరామూ ఇష్టం ఉండదు. తన కోసం దేన్నయితే ఇష్టపడతాడో తన సోదరుడి కోసం కూడా దాన్నే ఇష్టపడిన వాడే నిజాయితీగల విశ్వాసి అని ప్రవక్త(స) చెప్పే వున్నారు. అంతగా నవ్వాలనే అనుకుంటే కాలే కడుపుల మంటను పిడికెడు అన్నంతో చల్లార్చి నవ్వండి. బట్టలు లేక అర్ధనగ్న శరీరాలతో చితికి పోయిన బ్రతుకులకు నిండు బట్టలు తొడిగించి నవ్వండి. తల దాచుకోవటానికి పూరి గుడిసె అయినా లేక ఫుట్‌పాత్‌లపై పడి అల్లాడే అభాగ్యులకు ఆశ్రయం కల్పించి నవ్వండి. అప్పుడు మీ సంతోషానికి పుణ్యమూ లభిస్తుంది, మీ ఆనందానికి ఓ అర్థమూ ఉంటుంది. అంతే గాని పాశ్చాత్య నాగరికత మోజులో పడి మీ వ్యక్తిత్వాన్ని నాశనం చేసుకోకండి. ఏప్రిల్ ఫస్ట్ లాంటి ఫూల్స్ ఆచారాలకి దూరంగా ఉండండి. దైవశిక్షకు భయపడండి. పగ ద్వేషాలను రూపుమాపి సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పండి. ఇలా గనక మీరు చేస్తే ఇటు మనుషులూ సంతోషిస్తారు. అటు మాధవుడూ మెచ్చుకుంటాడు. మార్పు అవసరమే. మారేందుకు సిద్ధమవ్వండి. గతం గతః. మంచి భవిష్యత్తుకు బాట వేయవలసిన అవసరం, సమయం ఆసన్నమయ్యాయి అని గుర్తించండి, చివరి మాటగా ఆ మాధవుడి మాటను స్వీకరించండి–

"మీకు తెలియని విషయం వెంట పడకండి. నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ– అన్నింటి (ప్రతి ఇంద్రియం) విషయంలోనూ విచారణ జరుగుతుంది." **(బనీ ఇస్రాయీల్: 34)**



PAGE 4-5.pdf 4/14/08 10:28:16 AM





'ఏప్రిల్ ఫూల్' ఒక వెకిలి చేష్ట

మేడిపండు నాగరికత

- సయ్యద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ

ప్రపంచ ముఖచిత్రం రోజురోజుకీ మారిపోతూ ఉంది. నేటి మన యువతరం ఎక్కువగా ఏదో అందోళన, భయం, కంగారు, మానసిక ఒత్తిడితో సతమతమవుతూ ఉంది. ఏమి చేయాలో తోచక సిగరెట్లు, మద్యపానం, మాదకద్రవ్యాలపై ఆధారపడటమో, నిస్పృహకు లోనై తమనితాము వంచించుకొని, ఇతరులను మానసిక క్షోభకు గురి చేయడమో చేస్తున్నారు. ఇలాంటి చెడు అలవాట్లకు జతగా చేరిన మరో మూర్ఖ ఆచారమే 'ఏప్రిల్ ఫూల్'!

పాతదైనంత మాత్రాన ప్రతీదీ పనికిరానిది కాదు. కొత్తదైనంత మాత్రాన ప్రతీదీ గొప్పది కాదు. పాత కొత్తల మేలు కలయికే జీవితంలో అనుసరించవలసిన అసలు మార్గం. సమయం సందర్భాన్ని బట్టి ఉచితానుచితాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు తమ ఆలోచనలో వైఖరిలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలి. ఎందుకంటే– మార్పు చైతన్యానికి చిహ్నం! చైతన్యం జీవానికి చిహ్నం!!

2007, ఏప్రిల్ ఒకటవ తేది– 'కువైట్ టైమ్స్' లో పతాక శీర్షికతో వచ్చిన వార్త...

ఆ వార్తకు కువైట్‌లోని సత్పౌరులందరూ కదిలిపోయారు. బ్రాందీ, బీరు, విస్కి తదితర మద్యపానాలకు ప్రభుత్వం పర్మిట్ ఇచ్చిందని ఈ పత్రిక ప్రచురించింది.

కాకపోతే లోపలి పేజీల్లో ఎక్కడో చెప్పబడింది– **'ఏప్రిల్ ఫూల్!'** అని. అయితే పరిహాసానికి ఇలాంటి వార్తలే కావాలా!? ఈ వార్తను ప్రచురించిన ఆ పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గం ఆలోచనలు ఎంత ప్రమాదకరమైన దిశలో పయనిస్తున్నాయో ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన తరుణం ఇది.

అలాగే విన్న ప్రతి మాటలోని నిజానిజాలు తెలుసుకోకుండా ఇతరులకు చెప్పేయటం, లేక దాన్ని నిజమని తలపోయడం మనకు ఏవిధంగానూ శోభించదు. ఎందుకంటే–'మనిషి అబద్దాలకోరు' అని చెప్పడానికి విన్న ప్రతి మాటను (ఉచితానుచితాలు తెలుసుకోకుండా) ప్రచారం చెయ్యడం ఒక్కటి చాలు' అన్నారు అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స).

'అబద్ధం చెడు గుణాలన్నిటికీ మూలం' అన్నారు వెనుకటికి పెద్దలు. అబద్ధం చెప్పే ఈ దురలవాటుని ప్రపంచ మతాలన్నీ తప్పు పట్టాయి. బుద్ధి వివేకాలు సైతం ఈ మాటను సమర్థిస్తాయి.

అదే సత్యసంధతను తీసుకోండి. అది మానవ ప్రగతికి, లోకాభివృద్ధికి ఆయువు పట్టులాంటిది. సత్యం లోకంలో జరిగే మేళ్ళన్నింటికి సరోవరం. అది దైవ దౌత్యపు ఉత్పత్తి స్థానం. దైవ భీతికి చిహ్నం. సత్పురుషులు సేద తీరే ఆలయం. సత్యసంధతే గనక లేకపోతే నేడు మనకు అందుబాటులో ఉన్న మంచి సూత్రాలన్నీ కాలం చెల్లిన సిద్ధాంతాలుగా మిగిలిపోయి ఉండేవి. ఈ కారణంగానే ఇస్లాం ధర్మ శాస్త్రం–ప్రతి భక్తుడు సత్యసంధతను తన ఆభరణంగా స్వీకరించి, నీతి, నిజాయితీగా బ్రతికేందుకు కృషి చేయాలని వక్కాణిస్తోంది. అబద్ధం, అపహాస్యం, అపనింద, అపవాదాలకు ఆమడ దూరంలో ఉండాలని హితవు చేస్తోంది. ఎందుకంటే– సత్యసంధత మంచి వైపు తీసుకెళుతుంది. సత్కార్యం స్వర్గానికి గొనిపోతుంది. ఇక 'స్వర్గం' అంటారా! అది ప్రతి భక్తుడి యొక్క సత్కార్యాలకు ప్రతిఫలంగా ప్రాప్తించే శాంతి నిలయం!! దారుస్సలాం!!!

మహా ప్రవక్త (స) వారికి సైతం అబద్ధాల కోరంటే మహా అసహ్యం. కాపట్య లక్షణాల్లోని ఓ లక్షణంగా అబద్ధాన్ని పేర్కొన్నారు అబద్ధం– అది అవిధేయత వైపు తీసుకెళుతుంది. అవిధేయత నరకానికి గొనిపోతుంది. నరకం మహా భయంకర నివాసం. విశ్వాసి అయిన ప్రతి వ్యక్తీ దాన్నుండి దేవుని శరణు కోరుకుంటాడు. దాన్నుండి శాయశక్తులా దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తాడు. ఇక ఆ సత్య స్వరూపుడు చేసే హితవును కాస్త గమనించండి! "విశ్వాస భాగ్యం పొందిన ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి. సత్యవంతులకు తోడ్పడండి'. (తౌబా: 119)



డామిట్! కథ అడ్డం తిరిగింది




షేఖ్ బిలాల్









స్నేహితుని ఆహ్వానంపై ఒక పెండ్లికి ఆలస్యంగా ఆటోలో బయలు దేరి, ఏదోలా ట్రాఫిక్‌ను తప్పించుకొని ఫంక్షన్ హాల్ చేరుకున్నాను. అప్పటికే అక్కడ చాలా మంది బయట గుమిగూడి ఉండటం చూసి, నా మనసేదో కీడు శంకించింది. మెల్లిగా జనంలో కలిసిపోయాను. అక్కడ జరుగుతున్నదేమిటో తెలుసుకునేందుకు ఒక వ్యక్తిని అడిగాను. " ఏముంది, కట్నం క్రింద నాలుగు లక్షలు తీసుకున్నారు కదా! పెండ్లికి కనీసం పదివేల రూపాయలు పెట్టి చీర కొనలేకపోయారా, ఇలాంటి నాసిరకం చీర కొన్నారే!? పది మందిలో మాకు అవమానంగా ఉంది " అని పెండ్లికూతురి తల్లి పెండ్లికుమారుడి అక్క గారిని నిలదీసిన దానికి పెండ్లికుమారుడి అక్కగారు " నువ్వు మాకేమయినా వూరకే ఇస్తున్నావా! నా తమ్ముని చదువుకు లక్షలకు లక్షలు గుమ్మరించి ఇంజనీరింగ్ చదివించాము. రేపో మాపో పెద్ద ఉద్యోగం వస్తుంది. మీరిచ్చిన బోడి నాలుగు లక్షలు నా తమ్ముని చదువులకు కూడా సరిపోదు. నీ కూతుర్ని మేమై ఖర్మ కాలి చేసుకుంటున్నాము. మా హోదాకు తగ్గట్టు ప్రవర్తిస్తున్నారా, నోరు లేని నా తమ్ముడు ఏమీ అడగటం లేదుగాని, ఒక స్కూటరన్నా ఇచ్చారా మీరు? మేము నిలదీయాల్సిందిపోయి నువ్వు నిలదీస్తున్నావా!" అంటూ రెచ్చిపోయింది.

వారి మధ్య మాటా మాటా పెరిగింది. పెండ్లికుమారుడి అక్కగారు కేకలు వేసుకుంటూ " తమ్ముడూ! లేచిరా. ఎంత అవమానం! మనం అందరిలో వాళ్ళకు అవమానం చేశామట. మనకేం తక్కువ? మనం మగపెళ్ళివాళ్ళం. మనం చెప్పినట్టు వాళ్ళు వినాల్సిందిపోయి వాళ్ళే మనల్ని నానా మాటలంటున్నారు " అని పురమాయించింది.

ఈ మాటలు విన్న పెండ్లికుమారుడు నికాహ్ వేదిక నుండి లేచి, మా అక్కమాటే నా మాట, మా అక్కకు అవమానం జరిగితే నాకూ జరిగినట్లే. ఈ పెండ్లి నాకు అవసరం లేదంటూ అక్కడ అతనికి ఏర్పాటు చేసిన రూములోకి వెళ్ళి కూర్చున్నాడు.

ఇదంతా చూస్తున్న పెద్ద మనుషులు సర్దిచెప్పటానికి ప్రయత్నిస్తున్నారు. పెండ్లికూతురి తండ్రి పెండ్లి ఎక్కడ ఆగిపోతుందో అన్న ఆందోళనతో తన భార్యకు సర్దిచెప్పుకొని పెండ్లి కొడుకు అక్కగారికి క్షమాపణ చెప్పించడానికి ఒప్పిస్తున్నాడంట " అని చెప్పుకొచ్చాడు ఆ వ్యక్తి.

అతని మాటలు వింటూ లోనికి ప్రవేశించిన నేను అక్కడ జరుగుతున్న గొడవను చూస్తూ నిలుచున్నాను. కానీ! తన అక్క గారికి కేవలం క్షమాపణే కాదు, కాళ్ళు పట్టుకొని మరీ క్షమాపణ చెప్పాలని పెండ్లికొడుకు అనడంతో పెండ్లికూతురు తల్లిదండ్రులకు పిడుగు పడినట్లనిపించింది. ఎక్కడ కుమార్తె పెండ్లి ఆగిపోతుందోనన్న బాధతో భార్యా భర్తలిద్దరూ కన్నీళ్ళు పెట్టుకుంటూ కాళ్ళు పట్టుకోవడానికి సిద్ధపడ్డారు.

ఈ తతంగమంతా చూస్తూ, తన తల్లిదండ్రులు తినీ తినక ఎన్నో ఇబ్బందులు పడి ఇంటర్ వరకు చదివించి కట్నం క్రింద ఈ దినం నాలుగు లక్షలు ఇచ్చుకుంటూ కూడా వాళ్ళ కాళ్ళు పట్టుకోవడాన్ని ఎంతమాత్రం ఇష్టం లేకపోయినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో నోరు విప్పి మాట్లాడ లేక, గోడకు ఆనుకొని బిక్కు బిక్కుమంటూ శూన్యంలోకి చూస్తూ ఉంది పెండ్లికూతురు.

చాలాసేపటికి పెండ్లి కుమార్తె ధైర్యం చేసి తన తండ్రితో " ఆగండి నాన్న! వాళ్ళు ఈ రోజు కాళ్ళు పట్టించుకుంటారు, రేపు చెప్పుడు మాటలు విని నన్ను అనుమానించి కాటికి పంపినా పంపిస్తారు. అయినా మనం కాళ్ళు పట్టుకోవాల్సిన తప్పేం చేశామనీ? ఈ సంబంధం మనకొద్దు. నాకు తగిన గుణవంతున్ని దేవుడే చూపిస్తాడు. నాకీ పెండ్లి ఎంతమాత్రం ఇష్టం లేద"ని తెగేసి చెప్పింది. ఈ మాటలు విన్న తల్లిదండ్రులు ఏమిచేయాలో దిక్కు తోచక బోరున విలపిస్తున్నారు. ఇంతలో ఒక వ్యక్తి పెండ్లికూతురి తండ్రి భుజంపై చెయ్యివేసి " బాధపడకు. అన్నింటికి దేవుడున్నాడు. మీరు అనుమతిస్తే మీ అమ్మాయిని నా కోడలుగా చేసుకుంటాను" అని చెప్పడంతో రోజూ వింటున్న గొంతులాగా ఉందే అని తలపైకెత్తి చూశాడు పెండ్లి కుమార్తె తండ్రి. ఆ వ్యక్తి ఎవరోకాదు, ప్రతి రోజూ ఫజ్ర్ నమాజు చేసుకొని వాకింగ్‌కు కలిసి వెళ్ళే స్నేహితుడే. అక్కడే ఉన్న తన కుమారుడ్ని పిలిచి, అదే మ్యారేజీ హాల్లో నికాహ్ జరిపించాడు.

ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించని ఆ పెండ్లికొడుకు, అతని బంధువులూ మాడిపోయిన ముఖాలతో " డామిట్! కథ అడ్డం తిరిగిందే! " అనుకుని పెండ్లి కూతురు వారు ఇచ్చిన డబ్బులు, నగలు, తీయించిన బట్టలను సైతం ఇచ్చేసి ఇంటిముఖం పట్టారు. సమాజంలో ఇలాంటి ఆదర్శ వివాహాలు సర్వసామాన్యం అవుతే ఎంత బావుండు! అనుకుంటూ నేను నా ఇంటిదారి పట్టాను.

PAGE 6-7.pdf 4/14/08 10:29:26 AM



తమిళ మూలం
అడియార్
తెలుగు రూపం
శ్రీమతి మాలతి చందూర్

అద్భుతములు చెయ్యని అద్భుత నాయకుడు

మతాధినేతలు తమ మార్గదర్శకుల వంటి వారిని ప్రజలు తేలికగా నమ్మరు. వారు మాయలు, మంత్రజాలాలతో అతీంద్రియ శక్తులూ, మహత్తులు వంటివి చేసినప్పుడు ప్రజలు వారి ఘనతని నమ్ముతారు. అతీంద్రియ శక్తులు ప్రాతిపదికగానే దేవుని మీది భక్తి, విశ్వాసాలు కలిగి ఉంటున్నారు సామాన్యులు. మంచివారికి సుఖప్రదమయిన జీవితం. పాపులకి- రోగాలూ- కష్టాలు. ఈ విధంగా చెప్పినప్పుడే...మనిషి మంచి నడవడిక గల వాడుగా బ్రతకటానికి ప్రయత్నించి, ముందుకొస్తున్నాడు!

అందుచేత సనాతన పద్ధతులు, ఆది గ్రంథాలు, పురాణాలు, ఇతిహాసాలు, బైబిల్, జాతక కథలు ఇత్యాది వాటన్నింటిలో మత ప్రయోక్తలు, అద్భుత శక్తులు, అతీంద్రియ శక్తులు ప్రదర్శించిన గాధలు కనిపిస్తూ వుంటాయి.

అద్భుత శక్తులు, భూతప్రేతాల కథలూ వంటివి మిక్కుటంగా లేని జీవితం-మహా ప్రవక్త జీవితం ఒక్కటే.

అదేకాదు- "దైవం నుండి మీరు ఏ అద్భుత శక్తులని పొంది ఉన్నారు?" అని అడిగినవారికి- 'దివ్యఖుర్‌ఆన్ అనేటువంటి అద్భుతమయిన దానిని' అని వారికి చూపించారాయన.

మంత్రతంత్రాల మీద నమ్మకంలేని, మహోత్తమమైన భావ విప్లవం పైననే నమ్మకం ఉంచిన ఒకే ఒక్క విప్లవ మత ప్రయోక్త అగ్రజులు.

ఇంకొక విశేషం (అంశం) : ఏ మత ప్రయోక్తా- మత మార్గం బోధించిన ఏ ఆచార్యులూ సైనికాధిపత్యం వహించి ఉండలేదు.

సహనశీలి, సౌమ్యుడు, శాంతిదూత, మహా పరాక్రమంతో పోరుసలిపినవారు కూడా! ఇలాంటి వ్యక్తిగా ఒక్క అగ్రజునే పేర్కొనవచ్చు.

బద్ర్ లోయ యుద్ధం.
యూదుల కైనుకా కోట ముట్టడి.
అల్ సవీల్ యుద్ధం.
ఉహద్ యుద్ధం.
తబూక్ పోరాటం.
కైబర్ పోరాటం.

అను పలువిధములయిన పోరాటములు సల్పిన మహా పరాక్రమవంతుడు, వీర శిఖామణి అగ్రజులు(సఅసం). నూతన మార్గానికి అధినేత, అదే సమయంలో- వీరాధివీరుడు- అని ప్రఖ్యాతిగాంచిన ఘనత అగ్రజులు (సఅసం) కొక్కరికే లభించింది ఈ మానవ జాతి చరిత్రలో.

సైనిక వ్యూహంలో, యుద్ధ తంత్రంలో ఆయన ఆరితేరినవారు అనీ...

ఆయన తన మార్గం ద్వారా ప్రబోధించిన విధానాలు పౌరుషానికి, శౌర్యానికి, ఆత్మగౌరవానికి పునాదులు వేసినవని మనం గ్రహించాలి. పోరాటం జరుగుతున్నప్పుడు, ఈ యుద్ధము శత్రుదేశాన్ని ఆక్రమించి పట్టుకోవటానికి జరుపుతున్నాము, ప్రత్యర్థిని పరాజితుని చెయ్యటానికి జరుపుతున్నాము- అని అనుకుంటారు చాలామంది.

కాని జిహాద్- దైవమార్గంలో నిరంతర కృషి జరుపుతూ ప్రాణత్యాగానికైనా సిద్ధమవడం- ద్వారా పోరాటం పవిత్రమయినది అన్న భావానికి, అభిప్రాయానికి ప్రాణం పోసినవారు, పునాది వేసినవారు అగ్రజులు.

పోరాటంలో వీరమరణం పొందినవారిని "షహీద్"లు, అమరగతులు అని పిలిచి ఘనంగా గౌరవించారు.

యుద్ధంలో వెన్నిచ్చి పారిపోవటం, తళతళ మెరిసే కరవాలపు ఉధృతానికి జడిసి వెనక్కి తగ్గటం, పిరికితనంతో భయపడటం, ఆత్మహత్య చేసుకోవాలనుకోవటం- ఇవన్నీ "నరకానికి మార్గాలు" అని ప్రబోధించి, పౌరుషానికి, వీరావేశానికి బీజాలు వేసిన ఆణిముత్యము- ఈ మానవాగ్రణి.

ఈ కారణం వల్లనే స్పెయిన్ నుంచి చైనా వరకు, అపజయమే ఎరగని విజయపతాకను ఎగరవేయగలిగారు ముస్లింలు.

ఆ మహనీయుడు చూపించిన మార్గం నుంచి ముస్లిమ్ ప్రజానీకం దారితప్పటం చేతనే పౌరుషమూ, భుజబలమూ ప్రాతిపదికగా గల జీవన సరళిని కోల్పోయి, విజయపరంపరలకు బదులు అపజయాలను ఎదుర్కొంటున్నారు- అన్నది చరిత్ర చెపుతున్న సత్యం.

ఈ మహాప్రవక్త నిరూపించిన మరొక చారిత్రక సత్యం... అన్నిటిలోనూ మహోన్నతులు అనుకున్న రోమన్ వీరులని...పరాజితులని చెయ్యగలగటం. నిరినంవదలతో, నునంవన్నమయిన, పరాక్రమవంతులయిన సామ్రాజ్యాధిపతులు రోమనులు.

కాని- ముహమ్మద్ ప్రవక్త (స) ఎడారిలోని ఇసుక రేణువుల నుంచి వచ్చిన బీద నాయకులు. ఆయన అశ్వారూఢులై పోరాటానికి వెళ్ళిన గుర్రాల్లో ఒక దానికి కూడా తోలు, పట్టా, జీనులాంటివి లేవు. పాత గుడ్డ పీలికలు తాడులాగా పేని గుర్రానికి కళ్ళెం వలె వాడేవారు.

రోమన్ చక్రవర్తులు బ్రహ్మాండమయిన రాజప్రాసాదాల్లో ఉండి యుద్ధం నడిపిస్తూ వుండేవారు. ఈ నాయక శిఖామణి పూరి గుడిసెలలో నుండి ప్రత్యర్థులని ఎదుర్కొన్నారు. అయిననూ విజయం ఈ మాననీయుడినే వరించింది.

సన్యాసం స్వీకరించి సర్వసంగ పరిత్యాగం చేసి, జీవించటం సులభమే! కాని అరేబియా, దానికి చుట్టుపక్కల దేశాలని ఒక్క తాటిపై నడిపించిన మహారాజయి కూడా, ఒక బీదవాడుగా, సర్వసంపదలూ త్యజించినవాడుగా, పూరిగుడిసెలో జీవితం గడిపారు- అన్నది తలుచుకున్నప్పుడు, కళ్ళు చమరుస్తాయి, గుండెల్లో ఏదో తెలియని ప్రేమవాహిని ఉప్పొంగి కన్నీళ్ళ రూపంలో బయలుపడుతుంది.

ఈ మహానాయకుడు విగ్రహాలని తునకలు చేసిన ఒక మహా విప్లవాది కావడమే కాదు. ఇంకొక మహోన్నతమయిన అనూహ్యమయిన కార్యం చేశారు. అది ఏమిటి? ■■■



విశ్వాసుల మాత

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) - 2



– అబూ తఫ్‌హీమ్
ipctelugu@rediffmail.com



ప్రవక్త (స) అంటే, **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** కు అమితమైన ప్రేమ. **ప్రవక్త (స)** రోగగ్రస్తులైనప్పుడు బాధపడుతూ "**ప్రవక్తా!** మీ జ్వరం నాకు వచ్చేస్తే బాగుండు!" అన్నారు. ఇది విని మిగతా సతీమణులంతా ఆమె వైపు(ఆశ్చర్యంగా) చూస్తూ వుంటే "అవును, ఆమె చెప్పేది నిజం" అని **ఆయన(స)** అన్నారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) పై **ప్రవక్త (స)** కూడా అమితమైన ప్రేమ చూపించేవారు. ఆమె స్థాయికి తగ్గట్టు గౌరవ మర్యాదలు కూడా ఇచ్చేవారు. శాయశక్తులా ఆమెను సంతోషపరచటం కోసం ప్రయత్నించేవారు. ఎవరైనా ఆమె మనసు నొప్పిస్తే సహించేవారు కాదు. ఒక సారి ప్రయాణంలో **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** గారి ఒంటె రోగంతో బలహీనమైపోయి నడవలేని స్థితికి వచ్చేసింది. జైనబ్(ర.అన్‌హా) గారి దగ్గర ఎక్కువ ఒంటెలు వుండటం చేత ప్రవక్త (స) గారు **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** కు ఒక ఒంటె ఇవ్వవలసిందిగా కోరారు. అందుకు ఆమె "ఆ యూదురాలికా! నేను ఎందుకు ఇవ్వాలి?" అని బదులిచ్చారు. **ప్రవక్త (స)** గారికి చాలా కోపం వచ్చింది. జైనబ్(ర.అన్‌హా) గారితో రెండు నెలల వరకు మాట్లాడలేదు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) ఎత్తు కొంచెం తక్కువ. హజ్రత్ ఆయిషా(ర) గారు ఒకసారి "ఆమె పొట్టిది" అనంటే, "ఆయిషా! నువ్వు అన్న మాటను సముద్రంలో పడవేస్తే సముద్రం నీళ్ళన్నీ కలుషితం అయిపోతాయి" అని **ప్రవక్త (స)** వ్యాఖ్యానించారు.

ఒకసారి **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** ఏడుస్తూ కూర్చుని ఉన్నారు. ఎందుకు ఏడుస్తున్నావని **ప్రవక్త (స)** ఆమెను అడగ్గా "సతీమణుల్లో తామే గొప్పవాళ్ళమని ఆయిషా, హఫ్సా చెప్పుకుంటున్నారు" అన్నారు. **ప్రవక్త (స)** గారు నవ్వి, "హారూన్ నా తండ్రి, మూసా(అలై) నా పినతండ్రి, **ముహమ్మద్(స)** నా భర్త. అలాంటప్పుడు మీరు నా కన్నా గొప్పవారు ఎలా అవుతారని ఎందుకు చెప్పలేదు?" అని ఓదార్చారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) గొప్ప దానశీలి. ఉన్నదంతా దానం చేసేసారు. ఒక నివాసగృహం మాత్రం ఉండేది. ఆ ఇల్లు కూడా ఒక సందర్భంలో దానం చేసేసారు. మదీనాకు వచ్చిన తర్వాత నగలు, ఆభరణాలన్నీ హజ్రత్ ఫాతిమా(ర) కు ఇతర స్త్రీలకు కానుకగా ఇచ్చేసారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) లో దయాగుణం కూడా చాలా ఎక్కువ. హజ్రత్ ఉస్మాన్(ర) ను శత్రువులు ముట్టడించినప్పుడు, **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** కంచెరగాడిదపై స్వారీ అయి ఆయన్ని కాపాడుదామని బయలుదేరారు. కాని శత్రువులు ఆమెను రానివ్వలేదు. తిరిగి వచ్చి హజ్రత్ హసన్(ర) ను ఆ పని మీద పంపించారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) మిగతా విశ్వాసుల మాతల వలె జ్ఞాన ఖని. చాలామంది ధర్మ సందేహాలు అడగటం కోసం ఆమె దగ్గరకు వచ్చేవారు. ముఖ్యంగా స్త్రీలు ఎక్కువగా ఆమె వద్ద ధర్మజ్ఞానాన్ని పొందేవారు. ఆమె వారి సందేహాలకు సమాధానాలిచ్చి వారిని సంతృప్త పరచేవారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) రుచికరమైన వంట చేసేవారు. **ప్రవక్త (స)** గారి కోసం ప్రత్యేక శ్రద్ధతో భోజనం తయారుచేసి పెట్టేవారు.

హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా) గారు 60 సంవత్సరాల వయసులో మరణించారు. మరణానికి ముందు తమ ఆస్తిపాస్తుల్లో మూడో వంతు(1/3) తన అక్కకొడుక్కి ఇవ్వ వలసిందిగా వీలు వ్రాశారు.

ఇబ్నె సాద్(రహ్మ) ప్రకారం ఆమె వదిలిన ఆస్తి ఒక లక్ష దిర్హములు. ఆమె అక్క కుమారుడు యూదుడు కావటం చేత ఆ మూడవ వంతు వాటా ఇవ్వటంలో ప్రజలు సందిగ్ధానికి లోనయ్యారు. అప్పుడు ఆయిషా(ర) గారు "ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి! **హజ్రత్ సఫియ్యా (ర.అన్‌హా)** వీలును అమలు పరచండి" అని హెచ్చరించారు. దాంతో ఆమె వీలు యధాతథంగా అమలు పరచబడింది.

(సమాప్తం)

PAGE 8-9.pdf 4/14/08 10:12:41 AM



పవిత్ర జీవితం

ఆధారం
అర్రహీఖుల్ మఖ్తూమ్

యస్రిబ్‌లో అపూర్వ స్వాగతం

సంక్షిప్తీకరణ
సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ

మహాప్రవక్త(స) మక్కా నుండి వెళ్ళిపోయారని తెలుసుకున్న ఖురైషీయులు అయోమయంలో పడ్డారు. ఎలాగైనాసరే ఆయన్ను పట్టుకొని తీరాలని తీర్మానించారు. ఎవరయినా ముహమ్మద్(స)ను, అబూబకర్(రజి)ను సజీవంగా బంధించి కానీ వారి మృతదేహాలను గానీ తెచ్చియిస్తే వారికి వంద ఒంటెల బహుమానం ఇస్తామని ప్రకటించారు మక్కా నాయకులు. ఈ ప్రకటన విని ఎందరో దురాశాపరులు వారిని వెదకటానికి బయలుదేరారు. వాళ్ళు ఒక దశలో ప్రవక్త ఆశ్రయం పొందిన గుహ దగ్గరికి చేరుకున్నారు కూడా. అయితే అల్లాహ్ తాను తలచిందే చేశాడు. దుష్టుల అరుపులు దగ్గరయ్యేకొద్దీ అబూబకర్(రజి) అంతకంతకూ కలత చెంద సాగారు. స్వయంగా ఆయన ఇలా పేర్కొన్నారు: **"దైవప్రవక్త(స) తో నేను గుహలో వుండగా శత్రువుల పాదాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దాంతో నేను 'ఓ దైవప్రవక్తా! వారిలోని ఒకడు బహుశా మనల్ని చూసేసి ఉంటాడు అన్న భయం కలుగుతుంది' అన్నాను. అందుకు ప్రవక్త (స) "నిశ్శబ్దం. మాట్లాడకు: మనం ఇద్దరమయితే మనతో మూడో వాడిగా అల్లాహ్ ఉన్నాడు. కలత చెందకు. అల్లాహ్ మనకు తోడుగావున్నాడు" అన్నారు ధైర్యం చెబుతూ. గర్భ శత్రువులు గుహ సమీపానికి చేరుకొని కూడా మమ్మల్ని చూడలేక కాళ్ళీడ్చుకుంటూ తిరుగు ముఖం పట్టారు."**

మదీనా దిశగా ప్రయాణం

మక్కా అవిశ్వాసులు ఆయన కోసం వెతికి వెతికి విసిగిపోయారు. గుహలో మూడు రోజులు గడిపిన తరువాత ప్రవక్త(స) మదీనాకు బయలుదేరాలని నిశ్చయించుకున్నారు. "అబ్దుల్లాహ్ బిన్ అరైఖిత్ (తను విగ్రహారాధకుడు, అయినా ఎంతో నమ్మకస్తుడు) కు కొంత పైకం చెల్లించి అరువు బేరం కుదుర్చుకున్నారు. తమ రెండు ఒంటెల్ని అతనికి అప్పజెప్పి మూడు రాత్రులు గడిచాక 'సౌర్' గుహ వద్దకు తీసుకురమ్మన్నారు.

వారు ఆదేశించినట్లే గుహ వద్దకు చేరుకున్నాడు తను. హిజ్రత్ అస్మా(ర) గారు ప్రయాణానికి కావలసిన సామగ్రిని సిద్ధపరిచారు. కానీ అన్నపాత్ర బిగించి కట్టడానికి తాడు మరచిపోయారు. వెంటనే ఆమె తన ఓణి తీసి రెండు ముక్కలుగా చింపి ఒకదాంతో దాన్ని కట్టారు. అప్పుడ్నుండి ఆమె 'జాతున్నితాఖైన్' (రెండు ఓణీలు గలది) అని పిలవబడ్డారు.

ఆ తరువాత దైవప్రవక్త(స) , హిజ్రత్ అబూబకర్(ర) తో పాటు దారి చూపించే ఇబ్ను అరైఖిత్ మదీనా దిశగా ప్రయాణమయ్యారు. ముందు మనం చెప్పుకున్నట్లు మహాప్రవక్త(స) ను పట్టి తెచ్చినవారికి వంద ఒంటెలు బహుమానం ఇస్తామని ప్రకటించారు ఖురైష్ నాయకులు. ఆ బహుమానం పట్ల దురాశ పెంచుకున్న సురాఖా బిన్ మాలిక్ వారిని వెంబడించాడు. అతను వారికి దగ్గర అవుతూ ఉండగా హఠాత్తుగా గుర్రం ముందుకాళ్ళు మోకాళ్ళదాకా భూమిలో కూరుకుపోయాయి. ఇలా అనేక మార్లు జరిగింది. దాంతో సురాఖ భయభ్రాంతుడై తాను ఓ అత్యంత శక్తివంతమైన దేవుడి ముందున్నానని గ్రహించి, బుద్ధి తెచ్చుకున్నాడు. నిశ్చయంగా ముహమ్మద్(స) సత్‌ప్రవక్త అని నమ్మాడు. మహాప్రవక్త శరణు కోరాడు. మహాప్రవక్త(స) అతన్ని మన్నించి శరణమిచ్చారు. దైవప్రవక్త(స) హిజ్రత్ అబూబకర్(రజి) తో కలిసి ప్రయాణం కొనసాగించారు. చివరికి "ఖుబా" గ్రామానికి చేరుకున్నారు. ఇది మదీనాకు సమీపంలో వున్న గ్రామాల్లోని ఓ గ్రామం. దైవప్రవక్త(స) రాక గురించి తెలుసుకున్న యస్రిబ్ ప్రజల ఓ పెద్ద సమూహం ఆయన్ను స్వాగతించడానికి తరలివచ్చింది. ఆ రోజు వారికి ఆనందోత్సవంగా మారింది. మహాప్రవక్త(స) "ఖుబా" లో నాలుగు రోజులు బసచేసారు. "ఖుబా" పేరుతోనే ఓ మస్జిద్‌ను నిర్మించి దాంట్లో నమాజు చేశారు. ఇది ఇస్లాంలో నిర్మితమైన తొలి మస్జిద్. "ప్రవక్త(స) 'ఖుబా' గ్రామంలో ఉండగానే హిజ్రత్ అలీ (ర) మక్కా నుండి హిజ్రత్ చేసి ఆయన్ని వచ్చి కలుసుకున్నారు. ఆయన మక్కాలో మూడు రోజులుండి ప్రవక్త(స) తనకు అప్పగించి వెళ్ళిన అమానతులన్నిటినీ వారి హక్కుదారులకు చేరవేశారు. నాల్గవ దినం తరువాత ప్రవక్త(స) "యస్రిబ్" లో ప్రవేశించారు. ఆ రోజు నుండి దాన్ని 'మదీనా' అని నామకరణం చేశారు. దాన్నే మదీనతుర్రసూల్ (ప్రవక్త గారి పట్టణం) అని కూడా అంటారు. ఆ రోజు గొప్ప చారిత్రకమైన రోజు. అన్సార్ బాలికలు ఆనందోత్సాహంతో అంతులేని సంతోషంతో ఈ పద్యాలు పాడసాగారు–


మాపై పూర్ణ చంద్రుడుదయించాడు 'వదా' పర్వత శిఖరాల మధ్య నుండి
అభినందనాలు, ధైవానికి ధన్యవాదాలు
మాపై తప్పనిసరి ప్రార్థనలు చేసే వారు ప్రార్థించగా
మాలో ప్రభవించిన ఓ మహానుభావా!
నీ అమృత ప్రవచనాలే మాకు వీనులవిందు.

ఇక్కడ అన్సార్‌లోని ప్రతి వ్యక్తీ ప్రవక్త(స) ముందుగా తన ఆతిథ్యాన్నే స్వీకరించాలని ఆరాటపడ్డారు. ప్రవక్త(స) అన్సారీల వీధి గుండా నడుస్తూ ఉంటే ప్రతి గృహ యజమాని ఆయన గారి ఒంటె కళ్ళెం పట్టుకోసాగాడు. ప్రతి కుటుంబం ప్రవక్త(స)ను తమ అతిథిగా చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతోంది. వారందరికీ ప్రవక్త(స) ఒకే మాట చెప్పారు. దాని దారికి అడ్డురాకండి. ఎక్కడికెళ్ళాలో దానికి ఆదేశించబడింది. అలా ఆ ఒంటె, ప్రస్తుతం మస్జిదె నబవీ వున్న చోటికెళ్ళి కూర్చున్నది. ఆ స్థలంలోనే "అబూ అయ్యూబ్ అన్సారీ" (ర) గారి ఇల్లుంది. హిజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ(ర) వచ్చి ప్రవక్త గారిని ఇంటి లోపలికి తీసుకెళ్ళారు.

ప్రవక్త(స) 'మదీనా మునవ్వరా' చేరుకున్న కొన్నాళ్ళకు ఆయన గారి సతీమణి హిజ్రత్ సౌదా (రజి) ఆయనగారి ఇద్దరు కూతుళ్లు ఉమ్మె కుల్సూమ్, మరియు ఫాతిమా ఉమ్మె ఐమన్ (రజి) మదీనా చేరుకున్నారు. అలాగే హిజ్రత్ అబూబకర్(ర) గారి కుమారులు, ఇద్దరు కుమార్తెలైన అయిషా(ర) మరియు అస్మా(ర) కూడా మదీనా చేరుకున్నారు. దీంతో ఇస్లాం సందేశ ప్రచారపు తొలి భాగం సమాప్తమయ్యింది.

وَإِذَا مَسَّ ٱلْإِنسَٰنَ ٱلضُّرُّ دَعَانَا لِجَنۢبِهِۦٓ أَوْ قَاعِدًا أَوْ قَآئِمًا فَلَمَّا كَشَفْنَا
عَنْهُ ضُرَّهُۥ مَرَّ كَأَن لَّمْ يَدْعُنَآ إِلَىٰ ضُرٍّ مَّسَّهُۥ ...

కష్టకాలం వచ్చినప్పుడు
మానవుడు పడుకొని, కూర్చొని,
నిలబడి మమ్మల్ని మొరపెట్టుకుంటాడు.
మరి మేము అతని కష్టాన్ని అతన్నుండి
తొలగించగానే (మమ్మల్ని పూర్తిగా
మరచిపోయి) తనకు కలిగిన ఏ
కష్టంలోనూ అసలు మమ్మల్ని
ప్రార్థించనే లేదన్నట్లుగా
ప్రవర్తిస్తాడు...
(యూనుస్ - 10:12)



IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
... رحمة للعالمين
Ext. 110
2444117
www.thelastingmiracle.com

وَإِذَا مَسَّ ٱلْإِنسَٰنَ ٱلضُّرُّ دَعَانَا لِجَنۢبِهِۦٓ أَوْ قَاعِدًا أَوْ قَآئِمًا فَلَمَّا كَشَفْنَا
عَنْهُ ضُرَّهُۥ مَرَّ كَأَن لَّمْ يَدْعُنَآ إِلَىٰ ضُرٍّ مَّسَّهُۥ ...

కష్టకాలం వచ్చినప్పుడు
మానవుడు పడుకొని, కూర్చొని,
నిలబడి మమ్మల్ని మొరపెట్టుకుంటాడు.
మరి మేము అతని కష్టాన్ని అతన్నుండి
తొలగించగానే (మమ్మల్ని పూర్తిగా
మరచిపోయి) తనకు కలిగిన ఏ
కష్టంలోనూ అసలు మమ్మల్ని
ప్రార్థించనే లేదన్నట్లుగా
ప్రవర్తిస్తాడు...
(ఖుర్ఆన్ - 10:12)





IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
رحمة للعالمين...
Ext. 110
2444117
www.thelastingmiracle.com